ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com




సంపుటి-1 | సంచిక - 120 | గురువారం 29 జనవరి 2026 | పేజీలు - 8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati



## మహారాష్ట్ర డిప్యూటీ సీఎం

# దుర్మరణం

### మహారాష్ట్రలో విషాద ఛాయలు

**బారామతి విమానాశ్రయం వద్ద చార్టర్డ్ విమానం క్రాష్.. ల్యాండింగ్ సమయంలో అదుపు కోల్పోయిన విమానం.. డిప్యూటీ సీఎం అజిత్ పవార్ సహా 5 మంది మృతి.. మృతుల్లో పైలట్లు, సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది.**

**ముంబై (తెలుగోడు), జనవరి 28 :**

మహారాష్ట్ర రాజకీయాలను షాక్‌కు గురిచేసే విషాద ఘటన చోటుచేసుకుంది. మహారాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి అజిత్ పవార్ ప్రయాణిస్తున్న చార్టర్డ్ విమానం బారామతి విమానాశ్రయం వద్ద ప్రమాదానికి గురైంది. బుధవారం ఉదయం ఉదయం 8:45 గంటల సమయంలో క్రాష్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అజిత్ పవార్ వయసు 66 సంవత్సరాలు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తోన్న విమానం బారామతిలో ల్యాండ్ అయ్యే సమయంలో కుప్పకూలినట్టు తెలుస్తోంది. కూలిన వెంటనే విమానం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి ల్యాండింగ్‌కు ప్రయత్నిస్తున్న సమయంలో విమానం అదుపు కోల్పోయి క్రాష్-ల్యాండింగ్ కావడంతో తీవ్ర మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో అజిత్ పవార్ సహా మొత్తం ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు నిర్ధారించారు. విమానంలో ఉన్న ఏ ఒక్కరూ ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడలేదని డీజీసీఏ

మిగతా 2లో

### సంజయ్ గాంధీ నుంచి అజిత్ పవార్ వరకు

అనేకమంది రాజకీయ ప్రముఖులు వివిధ సందర్భాల్లో విమాన లేదా హెలికాప్టర్ ప్రమాదాల్లో దుర్మరణం చెందారు. సంజయ్ గాంధీ నుంచి అజిత్ పవార్ వరకు అనేకులు దుర్మరణం చెందారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ బుధవారం ఉదయం బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో మరణించారు. విమాన, హెలికాప్టర్ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు. గతేడాది అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిరిండియా విమానం కూలిపోయిన ఘటనలో మరణించిన వారిలో గుజరాత్ ( మిగతా 2లో)

## రాష్ట్ర అభివృద్ధి దిశగా

# కేబినెట్

## కీలక నిర్ణయాలు




- మొత్తం 35 అంశాలపై చర్చ....
- పిపిపి మోడల్‌లో పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ...
- టిడ్కోకు హుడ్కో నుంచి రూ.4,451 కోట్ల రుణ గ్యారెంటీ...
- అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం ..
- అమరావతి పరిధిలో భూములు లేని పేదలకు, అనాథ పిల్లలకు పించన్లు...

**అమరావతి (తెలుగోడు), జనవరి 28 :**

ఏపీ మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సమావేశం సందర్భంగా 35 ఎజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పీపీపీ పద్ధతిలో పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ అభివృద్ధికి కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల ప్రభుత్వ రుణ గ్యారెంటీకి ఆమోదం తెలిపింది. టీటీడీ పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్‌కు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా సంస్థలతో పాటు.. అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్ కోసం భూమి కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం ఇచ్చేందుకు నిర్ణయించింది. డిగ్రీ తర్వాత జ్యోతికి గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక, టీటీడీ నెయ్యి కల్తీకి సంబంధించిన సిట్ నివేదికపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. సిట్ నివేదికపై వైసీపీ నేతల దుష్ప్రచారంపై ప్రధానంగా చర్చ జరిగింది. నెయ్యి కల్తీపై సిట్ నివేదిక తెప్పించాలని కేబినెట్ కోరింది. ఇప్పటికే సీబీఐ సిట్ చార్జ్‌షీట్ వేసిన విషయాన్ని అధికారులు కేబినెట్‌కు తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో 35 అజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తితిదే లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యిలో కల్తీపై సిట్ ఇచ్చిన నివేదికపై కూడా మంత్రివర్గ భేటీలో చర్చ జరిగింది.సిట్ ( మిగతా 2లో)

## ఆటవిక రాజ్యంగా

# రాష్ట్రం



### అరవ శ్రీధర్ వ్యవహారంపై జగన్ తీవ్ర వ్యాఖ్యలు

- రైల్వే కోడూరు ఘటనపై దుమారం..
- లైంగిక వేధింపుల ఆరోపణలపై రాజకీయ వేడి..
- కూటమి ఎమ్మెల్యేలపై వరుస ఆరోపణలు..
- బాధితులకు న్యాయం చేయడంపై ప్రభుత్వ స్పందన ఏదీ..?
- మాజీ సీఎం వైయస్ జగన్..

**తాడేపల్లి (తెలుగోడు), జనవరి 28 :**

ఏపీలో రైల్వేకోడూరు నియోజకవర్గానికి చెందిన జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఒక మహిళా ఉద్యోగి విడుదల చేసిన వీడియోలు సంచలనంగా మారాయి. తనను లైంగికంగా వాడుకున్నాడని, ఏడాదిన్నర వ్యవధిలో ఐదుసార్లు అబార్షన్లు చేయించాడని ఆమె ఆరోపించారు. ఈ వీడియోలను డీప్‌ఫేక్‌లుగా కొట్టిపారేస్తూ శ్రీధర్ కుటుంబం వివరణ ఇచ్చినా, వివాదం మాత్రం ఆగలేదు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ ఈ వ్యవహారంపై అంతర్గత విచారణకు ఆదేశించింది. ఈ ఘటనపై వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో భీమవరానికి చెందిన పార్టీ నేతలతో భేటీ అయిన సందర్భంగా అరవ శ్రీధర్ వ్యవహారాన్ని ప్రస్తావించిన జగన్, రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అసలు మనిషేనా.. అంటూ ప్రశ్నించారు. ఒక ప్రభుత్వ ఉద్యోగినిని బెదిరించి, భయపెట్టి దారుణంగా లైంగికంగా వేధిస్తే, ఆమె సాక్ష్యాధారాలతో బయటకు వచ్చినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేకపోవడం దారుణమన్నారు. అరవ శ్రీధర్ ఘటన ఒక్కటే (మిగతా 2లో)

## వికసిత్ భారత్ వైపు

# దేశం



### ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 28 :**

దేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్లు కట్టించామని, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. 'పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. సామాజిక న్యాయం ప్రాతిపదికన కేంద్రం పనిచేస్తోందన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజైన బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ... వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు విస్తరించాం. ప్రతి పౌరుడికి జీవిత బీమా కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్య సేవలందిస్తున్నాం. వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెం1 స్థానంలో నిలిచింది. అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజలో ఉందని రాష్ట్రపతి వెల్లడించారు. దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని రాష్ట్రపతి అన్నారు. భవిష్యత్‌లో అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని, జమ్మూకశ్మీర్‌లో అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందిందని రాష్ట్రపతి చెప్పారు. అవినీతి కట్టడితో ప్రభుత్వ (మిగతా 2లో)

# లైంగిక ఆరోపణల దుమారం

- జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు..
- మీడియా ముందుకు వచ్చిన ప్రభుత్వ ఉద్యోగిని వీణ..
- గర్భం, అబార్షన్, రూ 7లక్షల అప్పు సంచలనం..
- పోలీసుల నుంచి న్యాయం దక్కలేదని వాపోయిన బాధితురాలు..
- ఫోరెన్సిక్ పరీక్షల్లో నిజానిజాలు వెల్లడవుతాయని ధీమా ..
- సిఎం కూ ఈ విషయం తెలుసని వెల్లడించిన వీణ..

**అమరావతి (తెలుగోడు), జనవరి 28 :**

రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై ప్రభుత్వ ఉద్యోగి వీణ చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలు తెలుగు రాష్ట్రాల రాజకీయ వర్గాల్లో తీవ్ర ప్రకంపనలు రేపుతున్నాయి. బాధితురాలిగా ఉన్న వీణ తన న్యాయవాదితో కలిసి మీడియా ముందుకు రావడంతో ఈ వ్యవహారం మరింత వేడెక్కింది. ఎమ్మెల్యే తన అధికారాన్ని అడ్డం పెట్టుకుని తన జీవితాన్ని నాశనం చేశాడని ఆమె కన్నీళ్లతో ఆరోపించారు. ఇది ఒక మహిళా ఉద్యోగి ఆత్మగౌరవానికి సంబంధించిన పోరాటమని ఆమె స్పష్టం చేశారు.వీణ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ వివాదానికి నాంది 2024 జూన్ 14న పడింది. ఫేస్‌బుక్ ద్వారా పరిచయమైన ఎమ్మెల్యే శ్రీధర్ మొదట మర్యాదపూర్వకంగా వ్యవహరించినప్పటికీ, క్రమంగా వ్యక్తిగత వివరాలు తెలుసుకుని దగ్గరవ్వాలని ఒత్తిడి చేశారని ఆరోపించారు. కలవడానికి నిరాకరిస్తే ఉద్యోగ ప్రమోషన్లు, బదిలీలను



అడ్డుకుంటానని బెదిరించాడని తెలిపారు. ఈ వ్యవహారం 2024 జూలై 9న అత్యంత దారుణ మలుపు తిరిగిందని వీణ వాపోయారు. బలవంతంగా కారులో ఎక్కించుకుని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి తనపై లైంగిక దాడికి పాల్పడ్డారని, జుట్టు పట్టుకుని లాగుతూ అమానుషంగా ప్రవర్తించాడని మీడియాకు వెల్లడించారు. ఈ విషయం బయటపెడితే తన మూడేళ్ల కుమారుడికి హాని చేస్తానని బెదిరించాడని ఆరోపించారు. మార్నింగ్ (మిగతా 2లో)

## మోడల్‌గా పిఠాపురం

# రైల్వే స్టేషన్

### కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరిన డిప్యూటీ సీఎం పవన్



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 28 :**

ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్ రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి చేయాలని పవన్ విజ్ఞప్తి చేశారు. శక్తిపీఠం, పాదగయ, శ్రీపాద వల్లభస్వామి ఆలయాలు ఉన్న ఈ పట్టణానికి తగిన మౌలిక వసతులు, ఆధునిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా (మిగతా 2లో)

# మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దుర్మరణం



(మొదటి పేజీ (తరువాయి)

అధికారికంగా ప్రకటించింది. అజిత్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అజిత్ పవార్ వర్గం అధ్యక్షులు. మహారాష్ట్రలో అత్యధిక కాలం ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు. 2024 డిసెంబరు 5 నుంచి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ఉన్న మహాయుతి ప్రభుత్వంలో ఏక్‌నాథ్ షిండేతో కలిసి డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి రక్షణ సిబ్బంది, పోలీసులు, ఫైర్ సర్వీస్ బృందాలు చేరుకున్నాయి. డిప్యూటీ సీఎం విమాన ప్రమాదంలో చనిపోయారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, మరో ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఇతర నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు ఈ దుర్ఘటనపై తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. ప్రజలు పెద్ద ఎత్తున ఘటనాస్థలానికి చేరుకున్నారు. బారామతి నియోజకవర్గం నుంచి బలమైన బేస్ ఉన్న అజిత్ పవార్.. శరద్ పవార్ అన్నయ్య కుమారుడు. రాజకీయంగా చాలా శక్తిమంతమైన వ్యక్తిగా ఎదిగారు. ఆయన మరణంతో మహారాష్ట్ర రాజకీయాల్లో భారీ లోటు ఏర్పడిందని పలువురు రాజకీయ ప్రముఖులు చెబుతున్నారు. పవార్ మృతితో మహాయుతి కూటమి, బారామతి ప్రాంతీయ రాజకీయాలపై తీవ్ర ప్రభావం పడనుంది.

### సంజయ్ గాంధీ నుంచి అజిత్ పవార్ వరకు

మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఉన్నారు. 68 ఏళ్ల రూపానీ యూకేలోని తన కుటుంబాన్ని కలవడం కోసం ఆ విమానం ఎక్కారు
అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి దోర్జీ ఖండు ఏప్రిల్ 30, 2011న హెలికాప్టర్ కూలిపోవడంతో మరణించారు. చైనా సరిహద్దుకు సమీపంలోని మారుమూల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ఐదు రోజుల తర్వాత శిథిలాలను గుర్తించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి సెప్టెంబర్ 2, 2009న నల్లమల కొండలలో హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. విస్తృతంగా గాలించడంతో ఒకరోజు తర్వాత ఆయన మృతదేహం లభ్యమైంది. పారిశ్రామికవేత్త, హర్యానా విద్యుత్ మంత్రి ఓపీ జిందాల్, మాజీ రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ కుమారుడు, మాజీ కేంద్ర మంత్రి సురేందర్ సింగ్ మార్చి 31, 2005న ఉత్తరప్రదేశ్‌లోని సహరాన్‌పూర్‌లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. మేఘాలయ గ్రామీణాభివృద్ధి మంత్రి సిప్రియన్ సంగ్మా 2004లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. 2004, సెప్టెంబర్ 22న గౌహతి నుంచి షిల్లాంగ్ వెళ్తున్న హెలికాప్టర్ బారపాణి సరస్సు సమీపంలో కూలిపోయింది. ఈ ప్రమాదంలో సంగ్మాతో పాటు మరో తొమ్మిది మంది మరణించారు. లోక్‌సభ స్పీకర్, టీడీపీ నాయకుడు జీఎంసీ బాలయోగి మార్చి 3, 2002న ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లాలో హెలికాప్టర్ కూలిపోవడంతో మరణించారు. యాంత్రిక లోపం కారణంగానే ఈ ప్రమాదం సంభవించిందని అధికారులు తేల్చారు. గ్వాలియర్ రాజ కుటుంబ సభ్యుడు, ప్రముఖ జాతీయ నాయకుడు మాధవరావు సింధియా సెప్టెంబర్ 30, 2001న ఉత్తరప్రదేశ్‌లోని మెయిన్‌పురి జిల్లాలో తన చార్టర్డ్ విమానం కూలిపోవడంతో మరణించారు. కాన్పూర్‌లో ఒక ర్యాలీలో ప్రసంగించడానికి ఆయన వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.
ఇందిరా గాంధీ కుమారుడు, జాతీయ రాజకీయాల్లో కీలక నాయకుడిగా చెలామణి అయిన సంజయ్ గాంధీ జూన్ 23, 1980న తాను నడుపుతున్న రెండు సీట్ల విమానం కూలిపోవడంతో మరణించారు. ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ విమానాశ్రయం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది.

### దేశవ్యాప్తంగా ప్రముఖుల నివాళులు

ఈ విషాద ఘటనపై దేశవ్యాప్తంగా సంతాపాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, రాష్ట్ర రాజకీయ నాయకులు, ప్రముఖులు అజిత్ పవార్ మృతికి ఘన నివాళులు అర్పించారు.
అమరావతిలో బుధవారం సమావేశమైన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ కూడా ఈ సంఘటనపై విచారం వ్యక్తం చేసింది. కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అజిత్ పవార్ తో తన వ్యక్తిగత పరిచయాన్ని గుర్తు చేసుకొని, ఈ విషాదంపై విచారం వ్యక్తం చేశారు. కేబినెట్ సమావేశంలో రాష్ట్ర మంత్రులు ఒక్కసారిగా ఆమోదం తెలిపి మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరణంపై సంతాపం వ్యక్తం చేశారు.
మహారాష్ట్రలో, ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వంలో అజిత్ పవార్ డిప్యూటీ ముఖ్యమంత్రిగా ఉన్నారు. పవర్ కుటుంబం రాష్ట్ర రాజకీయాల్లో కీలక స్థానంలో ఉండటంతో, ఆయన మృతి రాజకీయ మరియు సామాజిక స్థాయిలో పెద్ద లోటుగా భావిస్తున్నారు.
ప్రధాన వార్తలు, అధికారిక ప్రతినిధుల ప్రకటనల ప్రకారం, ఈ దుర్ఘటనపై వివరమైన విచారణ ఇంకా కొనసాగుతోంది, తద్వారా విమాన ప్రమాదానికి కారణమని తేల్చబడుతుంది.
మహారాష్ట్రలో ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు, ప్రజలు, అజిత్ పవార్ మృతికి సంతాపం తెలుపుతూ నివాళులు, ఘన నివాళి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# లైంగిక ఆరోపణల దుమారం

(మొదటి పేజీ (తరువాయి)

షెడ్యూల్స్‌తో బిజీగా ఉండటంతోనే ఎమ్మెల్యేను రాత్రిళ్లు కలిసేదాన్నని తెలిపారు. ఫోన్ లిఫ్ట్ చేసే వరకు ఇంటి బయటే నిలబడి వేచి ఉండేవాడని చెప్పారు. ఇదే క్రమంలో తాను గర్భవతిని అయ్యానని, అబార్షన్ చేయించుకోవాలని ఎమ్మెల్యే తీవ్ర ఒత్తిడి తెచ్చాడని వీణ సంచలన విషయాన్ని బయటపెట్టారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి చివరకు అబార్షన్ చేయించాడని తెలిపారు. అంతేకాదు ఎమ్మెల్యేకు రూ.7 లక్షలు అప్పుగా ఇచ్చిన విషయాన్ని వెల్లడిస్తూ, శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా తనను వాడుకుని వదిలేశాడని మండిపడ్డారు. 2026 జనవరి 7న ఈ వ్యవహారం పూర్తిగా బహిర్గతమైందని వీణ పేర్కొన్నారు. పెళ్లి చేసుకోనని ముఖం చాటేయడమే కాకుండా, తన భర్తకు ఫోన్ చేసి విడాకులు తీసుకోవాలని బెదిరించాడని ఆరోపించారు. ప్రస్తుతం కుటుంబ సభ్యులే తనను దూరం పెట్టారని, తన కుమారుడిని కూడా తన వద్ద ఉండనివ్వడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.
ఎమ్మెల్యే శ్రీధర్ తన అధికారాన్ని అడ్డం పెట్టుకుని పోలీసులను, వ్యవస్థను ప్రభావితం చేస్తూ న్యాయాన్ని దూరం చేస్తున్నాడని బాధితురాలు ఆరోపించారు. తిరుపతి ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు ఇచ్చినా ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదని, సంక్రాంతి సందర్భంగా నారావారి పల్లెకు వచ్చినప్పుడు సీఎం చంద్రబాబు నాయుడికి కూడా ఈ విషయం వివరించినట్లు వెల్లడించారు. న్యాయం కోసం తన



వీడియోలను తానే సోషల్ మీడియాలో పెట్టినట్లు స్పష్టం చేశారు. డీప్‌ఫేక్ వీడియోలంటూ ఎమ్మెల్యే చేస్తున్న వాదనలు తప్పించుకునే ప్రయత్నమేనని, ఫోరెన్సిక్ పరీక్షల్లో నిజాలు బయటపడతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీణ తరపు న్యాయవాది మాట్లాడుతూ, ఈ కేసులో న్యాయపోరాటానికి పూర్తిగా సిద్ధమని ప్రకటించారు. ఇప్పటికే ఏపీ డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు, ఢిల్లీలోని జాతీయ మహిళా కమిషన్‌ను కూడా ఆశ్రయించినట్లు తెలిపారు. బాధితురాలి వద్ద ఉన్న ఆధారాలు ఏఐ సృష్టించినవి కావని, ఫోరెన్సిక్ పరీక్షలకు పూర్తిగా నిలబడతాయని స్పష్టం చేశారు. ఇది రాజకీయంగా ప్రేరేపిత వ్యవహారం కాదని, ఒక మహిళకు న్యాయం చేయాలనే బాధ్యతతోనే ముందుకు వచ్చామని తెలిపారు.

# వికసిత్ భారత్ వైపు దేశం

(మొదటి పేజీ (తరువాయి)

ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తోంది. జీఎస్‌టి స్లాబ్‌ల తగ్గింపుతో దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. యూరోపియన్ యూనియన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నాం. రూ.12లక్షల వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను లేకుండా చేశాం. స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల్లోనూ భారత్ దూసుకెళ్తోంది. భారత్ పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతోంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్‌ను పవర్ హౌస్‌గా తయారు చేస్తున్నాం. భవిష్యత్‌లో 100 గిగావాట్ల న్యూక్లియర్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి చర్యలు. వికసిత్ భారత్‌లో రైతుకు అధిక ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్రపతి స్పష్టం చేశారు. గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్ జీ చట్టం తీసుకొచ్చాం. దేశాభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర కల్పించాం. ఆపరేషన్ సిందూర్.. మన సైనికుల సత్తా చాటింది. భారత్‌పై దాడిచేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం చూసింది. రక్షణరంగ ఉత్పత్తుల ఎగుమతి రికార్డు స్థాయిలో పెరిగింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. నానో చిప్‌ల తయారీపైనా భారత్ దృష్టి సారించింది. మైక్రో చిప్‌ల తయారీలో స్వయంసమృద్ధి సాధించాలి. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో 15లక్షల ఉద్యోగాలు సృష్టించగలిగాం. ముద్ర యోజన ద్వారా చిరువ్యాపారులకు భారీగా రుణాలు అందించాం. వంటి ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాల్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో వెల్లడించారు. పీఎం విశ్వకర్మ యోజనతో 20లక్షల మందికి శిక్షణ ఇస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. ఎన్డీఏ పదేళ్ల పాలనలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పించినట్లు తెలిపారు. 100 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించామని.. ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్ల మందికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వికసిత్ భారత్‌లో రైతులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చామన్నారు. వ్యవసాయ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని దేశం సంస్కరణల పథంలో దూసుకెళ్తోందన్నారు. పీఎల్ఐ పథకం కింద పారిశ్రామికోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. సముద్ర వ్యాపారాన్ని మరింత పెంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు వెల్లడించారు.
అంతకుముందు పార్లమెంట్‌కు చేరిన రాష్ట్రపతికి స్పీకర్ ఓం బిర్లా, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని మోడీ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమెను సాదరంగా పార్లమెంట్ భవనంలోకి ఆహ్వానించారు

# వెలిగొండ పూర్తికాకనే ప్రారంభం

## పోలీస్ పహారా మధ్య జగన్ ప్రారంభోత్సవం
## వైకాపా విమర్శలపై పవర్ పాయింటు ప్రజెంటేషన్
## ఆధారాలతో సహా వివరించిన మంత్రి నిమ్మల




**అమరావతి (తెలుగోడు), జనవరి 28 :**

వెలిగొండ పనులు పూర్తి కాకుండానే అప్పట్లో జగన్ ప్రారంభించారని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పోలీసుల పహారా మధ్య జాతికి అంకితం చేశారన్నారు. నిర్వాసితులను అడ్డుకుని మరీ వెలిగొండను జగన్ ప్రారంభించారని తెలిపారు. అప్పటి పరిస్థితులు చూసిన ఎవరికైనా వెలిగొండ పూర్తి కాలేదని అర్థమైందన్నారు. ఈ ఏడాదిలోగా వెలిగొండ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టులో ప్రస్తుతం జరుగుతున్న పనులపై మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వెలిగొండ నిర్మాణం పూర్తి అయిపోయిందని.. జగన్ ఆ ప్రాజెక్టును ఎప్పుడో జాతికి అంకితం చేశారంటూ వైకాపా నేతలు కామెంట్లు చేస్తున్నారు. ప్రాజెక్టులో ఇంకా వేల కోట్ల రూపాయల పనులు పెండింగులో ఉన్నాయి. వాటిని కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తోందని ఫొటోలు, వీడియోలతో మంత్రి వెల్లడించారు. వెలిగొండ ప్రాజెక్టుపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారానికి సాక్ష్యాలతో సహా కౌంటర్ ఇచ్చారు బుధవారం మీడియాతో మాట్లాడిన మంత్రి..
వెలిగొండ ప్రాజెక్టులో ఇప్పటికీ జరుగుతున్న పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వెలిగొండ నిర్మాణం పూర్తి అయిపోయిందని.. జగన్ మోహన్ రెడ్డి ఆ ప్రాజెక్టును ఎప్పుడో జాతికి అంకితం చేశారంటూ వైసీపీ చేస్తున్న విమర్శలపై మంత్రి తీవ్రంగా స్పందించారు. ఇంకా వేల కోట్ల రూపాయల పనులు పెండింగ్‌లో ఉన్నాయని.. వాటిని కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తోందని ఫొటోలు, వీడియోలతో నిమ్మల వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తి కాకుండానే పరదాల మాటున జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు వెలిగొండను జాతికి అంకితం చేసినట్టు డ్రామాలాడారని విమర్శలు గుప్పించారు. జాతికి అంకితం పేరుతో ప్రకాశం జిల్లా ప్రజలను జగన్ మోసం చేశారన్నారు. క్రెడిబిలిటీ కోల్పోయిన జగన్ మోహన్ రెడ్డి క్రెడిట్ చోరీ గురించి మాట్లాడుతున్నారంటూ విరుచుకుపడ్డారు. వెలిగొండతో పాటు ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులపై దమ్ముంటే అసెంబ్లీలో చర్చించాలని జగన్మోహన్ రెడ్డికి సవాల్ విసిరారు మంత్రి నిమ్మల. టన్నెల్ ఏర్పాటు, హెడ్ రెగ్యులేటర్లు, ఫీడర్ కెనాల్ వంటి పనులు ఇంకా జరుగుతున్నాయని, ఇవన్నీ పూర్తి అయితేనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి అయినట్టు భావించాలని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.



# రాష్ట్ర అభివృద్ధి దిశగా
# కేబినెట్ కీలక నిర్ణయాలు



(మొదటి పేజీ (తరువాయి)

నివేదిక అధికారికంగా వచ్చిన తర్వాత.. దానిపై స్పందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు సూచించారు. ప్రధానంగా పిడుగురాళ్ల వైద్యకళాశాలను పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎస్వీ వర్సిటీ పరిధిలోని 33 ఎకరాల భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి బదిలీపై చర్చించారు. పలమనేరులో లైవ్‌స్టాక్ రీసెర్చ్ స్టేషన్ ఏర్పాటుకు భూ బదిలీ ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చింది. అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం ఇచ్చేందుకు ఆమోదం. డిగ్రీ తర్వాత గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల ప్రభుత్వ రుణ గ్యారెంటీకి ఆమోదం ఇచ్చింది. అమరావతి పరిధిలోని వీధిపోటు భూములు పొందిన రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్లకు ఆమోదం ఇచ్చారు. అమరావతి పరిధిలో భూములు లేని పేదలకు, అనాథ పిల్లలకు పింఛన్ల మంజూరుకు ఆమోదం ఇచ్చింది. తితిదే పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్‌కు, పలు సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం ఇచ్చింది. అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్కు ఏర్పాటుకు భూకేటాయింపులకు ఆమోదం లభించింది. పలు జలవనరుల ప్రాజెక్టులకు ఆర్థిక అనుమతులకు ఆమోదం ఇచ్చారు. ఇంధనశాఖలో పలు పరిపాలన అనుమతులకు ఆమోదం ఇచచ్చింది. తిరుపతి, విశాఖపట్నం శిల్పారామం ప్రాజెక్టుల కోసం గార్డెన్‌సిటీ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్‌కు జారీ చేసిన అనుమతులను రద్దు చేసి, కొత్తగా బిడ్‌లను ఆహ్వానించాలని మంత్రివర్గ నిర్ణయం పీపీపీ విధానంలో గుంటూరు శిల్పారామంలో సాంస్కృతిక కేంద్రం, వినోద జోన్ అభివృద్ధికి ఆమోదం ఇచ్చింది. ఇకపోతే నెయ్యి కల్తీపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంపై కేబినెట్ మీటింగ్ లో మంత్రులు పలు విషయాలను సీఎంకు వివరించారు. అప్పటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన బ్యాంకు అకౌంట్ లో రూ.4.50 కోట్లు జమ అయ్యాయని మంత్రులు అన్నారు. అధికారులు కూడా సీఎంకు పలు విషయాలను వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నెయ్యి కల్తీ జరిగిందనేది యదార్థమని అధికారులు తెలిపారు. కాంట్రాక్ట్ తీసుకున్న డెయిరీకి పాల సేకరణ సామర్థ్యం లేదని అధికారులు వెల్లడించారు.
ఈ సమావేశంలో కల్తీ నెయ్యికి సంబంధించి మంత్రులు మరికొన్ని విషయాలను సీఎం వద్ద ప్రస్తావించారు. కాంట్రాక్ట్ తీసుకున్న డెయిరీలు కొన్ని రసాయనాలు మిశ్రమం ఉపయోగించి నెయ్యి తయారు చేశారని మంత్రులు వెల్లడించారు. వైసీపీ హయాంలో తప్పు చేసి ఇప్పుడు కూటమి ప్రభుత్వం మీద నెట్టే ప్రయత్నం చేశారని మంత్రులు అన్నారు. సిట్ నివేదిక వచ్చిన తరువాత మాట్లాడుదామని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. వైసీపీ నేరప్రవృత్తి అలానే ఉంటుందని, కోడి కత్తి, బాబాయి గొడ్డలి, గులక రాయి కేసులు ఎలా చేశారో మీరు చూశారు కదా? అని సీఎం అన్నారు.

# ఆటవిక రాజ్యంగా రాష్ట్రం

(మొదటి పేజీ (తరువాయి)

కాదని జగన్ వ్యాఖ్యానించారు. గతంలో కూడా కూటమిలోని పలువురు ఎమ్మెల్యేలపై మహిళల వేధింపుల ఆరోపణలు వచ్చాయని గుర్తు చేశారు. ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ వేధింపులు భరించలేక ఒక స్కూల్ ప్రిన్సిపాల్ ఆత్మహత్యాయత్నం చేసిందని, అయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. అలాగే సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మహిళపై అత్యాచారం చేసినా, చివరకు అధికార దుర్వినియోగం కేసును క్లోజ్ చేయించుకోవడం ఎంత దారుణమని ప్రశ్నించారు. మంత్రి సంధ్యారాణి పీఏపై ఒక ప్రభుత్వ ఉద్యోగినైన మహిళ తనను లైంగికంగా వేధిస్తున్నాడని ఫిర్యాదు చేస్తే, నిందితుడిని అరెస్టు చేయాల్సింది పోయి, ఫిర్యాదు చేసిన బాధిత మహిళనే జైలుకు పంపారని జగన్ గుర్తుచేశారు. ఇది మహిళల భద్రతపై ప్రభుత్వానికి ఉన్న వైఖరిని స్పష్టంగా చూపిస్తోందన్నారు. న్యాయం కోరిన వారికే శిక్షలు విధించడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని విమర్శించారు.
గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ ఒక మహిళతో ఫోన్‌లో అశ్లీలంగా ప్రవర్తించిన ఘటనను, అలాగే మంత్రి వాసంశెట్టి సుభాష్ స్టేజీపై డ్యాన్సర్లతో కలిసి అశ్లీలంగా డ్యాన్సులు చేసిన వ్యవహారాన్ని జగన్ ప్రస్తావించారు. రాష్ట్రంలో విచ్చలవిడి తనం పెరిగిపోయిందని, ఇలాంటి ఘటనలు జరిగితే నిందితులను జైలుకు పంపాల్సింది పోయి, చంద్రబాబు, లోకేష్ నేతృత్వంలోని ప్రభుత్వం వారిని ప్రోత్సహిస్తున్నట్టుగా కనిపిస్తోందని తీవ్ర విమర్శలు చేశారు.

# మోడల్‌గా పిఠాపురం

(మొదటి పేజీ (తరువాయి)

ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్‌తో పవన్ సమావేశమయ్యారు. పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అనేక కీలక అంశాలపై ఈ సమావేశంలో వినతిపత్రం సమర్పించారు. పిఠాపురం నుంచి కాకినాడకు నేరుగా రైలు కనెక్టివిటీ ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం సామర్లకోట మీదుగా వెళ్లాల్సి ఉండటంతో ప్రయాణికులు, సరుకు రవాణాకు ఎక్కువ సమయం పడుతోందని, అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. పీఎం గతి శక్తి పథకం కింద పిఠాపురం పరిధిలో సామర్లకోట – ఉప్పాడ రోడ్డుపై రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలని కోరిన పవన్.. ఇది ట్రాఫిక్ సమస్యలను తగ్గిస్తుందని అన్నారు. జాతీయ రైల్వే ప్రణాళిక – 2030లోని మాన్యువల్ లెవల్ క్రాసింగ్‌లను తొలగించాలనే లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందని పవన్ వివరించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా పవన్ కళ్యాణ్ మరికొంత మంది కేంద్రమంత్రులతో భేటీ అవనున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పవన్ సమావేశమవుతారు. అలాగే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌తో డిప్యూటీ సీఎం భేటీ అవనున్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రులను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరనున్నట్లు తెలుస్తోంది.

# ఈయూ ఒప్పందంతో ఆక్వారంగానికి ఎంతో మేలు

**అమరావతి (తెలుగోడు), జనవరి 28 :**

ఈయూతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో తెలుగు రాష్ట్రాల్లోని పలు రంగాలకు ప్రయోజనం దక్కనుంది. ఈయూ దేశాల్లో సుంకాలను గణనీయంగా తగ్గించడంతో ఇక్కడి నుంచి ఎగుమతులు పెరగనున్నాయి. తెలంగాణకు సంబంధించి కీలకంగా ఉన్న ఫార్మా, ఎలకట్రానిక్స్, ఇంజనీరింగ్ పరికరాలు, వస్త్ర పరిశ్రమలకు.. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి చేపలు, రొయ్యలు, ఇతర సముద్ర ఉత్పత్తులు, రసాయనాలు, ఫార్మా, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు ప్రయోజనం కలగనుంది. అంతేగాకుండా ఇరు రాష్ట్రాల్లోని ఫార్మా సంస్థలకు మందుల ముడి పదార్థాలు యూరోపియన్ దేశాల నుంచి తక్కువ ధరకే అందుతాయి. ప్రధానంగా ఇంతకాలం అమెరికా సుంకాలతో ఆక్వా రంగం కుదేలయ్యింది. ఇప్పుడు చేపలు, రొయ్యలు, ఇతర సముద్ర ఉత్పత్తులను మనం స్వేచ్ఛా ఎగుమతి చేసుకునే వీలు కలుగుతుంది. ఈ ఒప్పందంతో ఎపికి లబ్ధి చేకూరుతుందని ఇక్కడి నేతలు అంటున్నారు.

# సరికొత్త ఆధార్ యాప్ లాంచ్

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 28 :**

కేంద్ర ప్రభుత్వం సరికొత్త ఆధార్ యాప్‌ను లాంచ్ చేసింది. దేశ డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే లక్ష్యంతో దీనిని తీసుకొచ్చింది. ఈ కొత్త యాప్‌తో ఆధార్ సర్వీసులు మరింత సరళంగా, సురక్షితంగా, యూజర్ ఫ్రెండ్లీగా మారనున్నాయి. బుధవారం దిల్లీలో డాక్టర్.అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ యాప్‌ను జాతికి అంకితం చేశారు. 2009లో ఇదే రోజున అంటే జనవరి 28న ఆధార్‌ను లాంచ్ చేశారు.
ఈ యాప్ ద్వారా వెంటనే ఆధార్ వెరిఫికేషన్ చేసుకోవచ్చు. చిరునామా, మొబైల్‌నంబర్‌ను అప్‌డేట్ చేసుకునే సౌలభ్యం ఉంది. ఆధార్ కాంటాక్ట్ కార్డ్ ద్వారా అత్యంత గోప్యంగా కాంటాక్ట్ వివరాలను పంచుకోవచ్చు. ఎవరికైనా షేర్ చేసినప్పుడు మొత్తం వివరాలు కాకుండా అవసరమైనవి మాత్రమే కనిపించేలా ఏర్పాటు చేసుకోవచ్చు. ఎలాంటి సంక్లిష్టత లేకుండా యూజర్లకు అందుబాటులోకి సేవలు..

# విచారణకు ముగ్గురితో కమిటీ

## పార్టీ కార్యక్రమాలకు దూరంగా వుండాలని ఆదేశం

**అమరావతి (తెలుగోడు), జనవరి 28 :**

రైల్వేకోడూరు ఎమ్మెల్యేపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో జనసేన పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పై ఓ మహిళ ఆరోపణలు చేసిన నేపథ్యంలో విచారణకు ముగ్గురు సభ్యులతో కమిటీని నియమించింది. దీనిలో టి.శివశంకర్, తంబళ్లపల్లి రమాదేవి, టి.సి.వరుణ్ ఉన్నారు. ప్రసార మాధ్యమాల్లో వచ్చిన వార్తలపై విచారణ చేయాలని కమిటీని పార్టీ ఆదేశించింది. ఈ కమిటీ ముందు ఏడు రోజుల్లోపు ఎమ్మెల్యే శ్రీధర్ హాజరై వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది. కమిటీ నివేదిక వెల్లడయ్యే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యేను ఆదేశించింది.

# కాశ్మీర్‌లో భారీగా మంచు
## శ్రీనగర్‌కు పలు విమానాలు రద్దు

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 28 :**

జమ్మూకశ్మీర్‌లో గత కొన్ని రోజులుగా మంచు కురుస్తుండటంతో భారీగా మంచు చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం లేదని అధికారులు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గందేర్‌బల్ జిల్లాలోని సోనామార్గ్‌లో మంగళవారం రాత్రి ఈ ఘటన జరిగింది. పలు ఇళ్లు, రిసార్ట్‌లు, వాహనాలను మంచు కప్పేసింది. ఘటన తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రెస్క్యూ సిబ్బంది, స్థానిక అధికారులు అక్కడికి చేరుకొని.. సహాయక చర్యలు ప్రారంభించారు. అయితే, ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం లేదని అధికారులు వెల్లడించారు. మంగళవారం కశ్మీర్ అంతటా మంచు తీవ్రంగా కురిసిన క్రమంలో.. అధికారులు జమ్మూ–శ్రీనగర్ జాతీయరహదారిని మూసివేశారు. శ్రీనగర్ విమానాశ్రయంలో పలు విమానాలను రద్దు చేశారు. దీంతో అనేకమంది పర్యాటకులు అక్కడే చిక్కుకుపోయారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్ బ్రహ్మయ్య

# నాణ్యమైన ఆహార పదార్థాలు వినియోగించకపోతే కఠిన చర్యలు

### తహసీల్దార్ బ్రహ్మయ్య..

**కనేకల్ (తెలుగోడు), జనవరి 28 :**
మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన సరుకులతో వంటలు ఉండకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ బ్రహ్మయ్య ప్రధానోపాధ్యాయులను ఏజెన్సీ యాజమాన్యాని కి హెచ్చరికలు జారీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండలంలోని ప్రధానోపాధ్యాయులకు, మిడ్ డే మిల్స్ ఏజెన్సీ యాజమాన్యులకు సమావేశం నిర్వహించారు. పిల్లలు తినే ఆహారం కలుషితం కాకుండా మంచి నాణ్యమైన ఆహార పదార్థాలు కాయగూరలు వినియోగించి రుచికరమైన భోజనం ఉండాలని అన్నారు. కుళ్ళిపోయిన వాడిపోయిన బూజు పట్టిన ఆహార పదార్థాలు వాడడం వల్ల విద్యార్థులు అస్వసతపు గురి అయ్యి ప్రాణాల మీదకు తెచ్చుకునే ప్రమాదం ఉందన్నారు. వంట వండి సమయంలో ఏజెన్సీ వారు వాళ్లు దగ్గర పెట్టుకొని వంట వండి నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించడం వల్ల వారికి శరీరానికి మంచి ప్రోటీన్ లభించి మానసికంగా దృఢమవుతారన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తుందని దాన్ని విద్యార్థులు సక్రమంగా వినియోగించుకుంటున్నారని అన్నారు. మంచి క్వాలిటీ కలిగిన ఆహార పదార్థాలు ప్రభుత్వం నుంచి అందుతుండడంతో ప్రధానోపాధ్యాయులు ఏజెన్సీ వారు సూచి శుభ్రత తో వంటలు వండి విద్యార్థులకు వడ్డించాలన్నారు. ఇలా చేయని పక్షంలో కఠిన చర్యలు తప్పు వన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయసింహారెడ్డి ఎంఈఓ 1 లక్ష్మన్న 2 భవాని శంకర్ నాతోపాటు ఉపాధ్యాయులు మిడ్ డే మిల్స్ ఏజెన్సీ పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన ప్రధానోపాధ్యాయులు మిడ్ డే మీల్స్ ఏజెన్సీలు

# రాయలచెరువులో గౌరీ శంకరుల గ్రామోత్సవం

**యాడికి (తెలుగోడు), జనవరి 28 :**
యాడికి మండల పరిధిలోని రాయలచెరువు గ్రామం గౌరీ శంకర ఆలయం నందు మంగళవారం అర్చకులు రుద్రయ్య మాలాదారుల భక్తుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయంలో స్వామి వారిది ప్రత్యేక అర్చన అభిషేకములతో పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామివారికి ప్రత్యేక వాహనంపై ఊరేగించారు. ఈ సందర్భంగా గౌరీ శంకర్రావు వేషధారణలో కళాకారులు ప్రత్యేక నృత్యాలతో భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మాలాధారులు గ్రామ భక్తులు పాల్గొన్నారు.



రాయల చెరువులో గౌరీ శంకరుల గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

# బంగారు వ్యాపారి ఘరానా మోసం

### ఐపిలో భాగంగా ఆత్మహత్యాయత్నం.. పోలీసుల ఆధీనంలో బంగారు వ్యాపారి .. తాడిపత్రిలో జీరో వ్యాపారం.. జ్యూవెలరీ షాపు యజమానుల ఆందోళన..

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 28 :**
పసిడి ధరలు రోజురోజుకు మరింతగా పెరిగి పోతుండటంతో, వ్యాపారాలు లేకపోవడంతో దిగాలు పడుతున్న జ్యూవెలరీ షాపు యజమానులకు తక్కువ ధరకు బంగారం ఇస్తానని ఓ బంగారు వ్యాపారి కోట్లాది రూపాయలు టోకరా వేసి ఘరానా మోసానికి పాల్పడ్డాడు. కడపకు చెందిన ఆరీపుల్లా పట్టణంలోని రాయచూరు వీధిలో నివసించేవాడు. తనకున్న బంధుత్వాలతో మూడు సంవత్సరాల నుంచి బంగారం కుదువ వ్యాపారం చేస్తూ జ్యూవెలరీ షాపు యజమానులతో పరిచయాలు పెంచుకున్నాడు. స్వచ్ఛమైన బంగారం తక్కువ ధరకు ఇస్తానని జ్యూవెలరీ షాపు యజమానులకు నమ్మకం కలిగించాడు. వారి నుంచి లక్షలాది రూపాయలు అడ్వాన్స్‌గా తీసుకుంటూ, చెప్పిన సమయానికి తగినంత బంగారం, మార్కెట్ ధరకంటే తక్కువ ధరకు ఇచ్చేవాడు. తాడిపత్రి, గుత్తి, గుంతకల్ లోని ప్రైవేటు ఫైనాన్స్ బ్యాంకుల మేనేజర్లతో పరిచయాలు పెంచుకొని, అక్కడ వేలానికి వచ్చిన బంగారు నగలను తక్కువ పర్సంటేజ్‌తో కొనుగోలు చేస్తూ, బ్యాంకు సిబ్బందికి
మామూలు ఇచ్చేవాడని సమాచారం. దీంతో ప్రైవేటు ఫైనాన్స్ బ్యాంకుల నుంచి ఆరీపుల్లాకు మాత్రమే నగల వేలం సమాచారం వచ్చేది. తమకు తక్కువ ధరకు బంగారం అందిస్తున్నాడని అత్యాశకుపోయిన జ్యూవెలరీ షాపు యజమానులు కోటి రూపాయలను సైతం ఆరీపుల్లాకు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. దాంతో ఆరీపుల్లా ప్రతి రోజూ బులియన్ మార్కెట్ ధరకు ఒక్క రోజుకు 10 గ్రాముల బంగారానికి రూ.500 తక్కువ ధరకు, రెండు, మూడు రోజులకు రూ.1,000 నుంచి రూ.2,000 తక్కువ ధరకు, ఐదు రోజులకు రూ. 3,000 తక్కువ ధరకు బంగారం ఇస్తూ నమ్మకం కలిగించాడు. పోలీసుల తనిఖీలు ఎక్కువ కావడంతో, బయటి నుంచి జీం బంగారు బిస్కెట్‌లు తెచ్చేందుకు వీలుకాక, తక్కువ ధరకు రిస్క్ లేకుండా బంగారం తమకు అందిస్తున్నాడని ఆరీఫుల్లాకు జ్యూవెలరీ షాపు యజమానులు దాదాపు పది కోట్ల రూపాయలు ముట్టజెప్పారు. ఈనెల 24నుంచి నాలుగు రోజుల పాటు బ్యాంకులకు వరుసగా సెలవులు వచ్చాయని చెబుతూ ముందుగా కోట్లాది రూపాయలు నగదు ఇచ్చిన జ్యూవెలరీ షాపు యజమానులకు ఆరీఫుల్లా బంగారం ఇవ్వలేదు. ఈనెల 27న బంగారం ఇవ్వాలని జ్యూవెలరీ షాపు యజమానులు ఆరీఫుల్లాను ఒత్తిడి చేశారు. దీంతో ఆరీఫుల్లా తాడిపత్రి సరిహద్దులోని కడప జిల్లా ప్రాంతంలో రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్యకు పాల్పడేందుకు ప్రయత్నించగా రైల్వే గ్యాంగ్‌మెన్‌లు అడ్డుకొని రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. రైల్వే పోలీసులు కడప జిల్లా తాళ్ళ ప్రొద్దుటూరు పోలీసులకు తెలపడంతో ఆరీఫుల్లాను అదుపులోకి తీసుకుని, తాడిపత్రి పట్టణ పోలీసులకు అప్పజెప్పారు. ఈ విషయం తెలుసుకున్న బాధితులు పట్టణ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. పట్టణ సీఐ ఆరోహణ రావు బాధితులతో మాట్లాడుతూ తాము విచారణ చేస్తున్నామని, ఐటీ రిటర్న్స్ కాపీతో వచ్చి ఫిర్యాదు చేయాలని తెలిపారు. చాలామంది తమకు ఐటీ రిటర్న్స్ లేవని, ఏమిచేయాలో అర్థం కావడం లేదని వాపోతున్నారు.



రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఆరిఫుల్లా



టిడిపి మండల కన్వీనర్ వన్నారెడ్డి

# ప్రజా దర్బార్ సద్వినియోగం చేసుకోండి

### టిడిపి మండల కన్వీనర్ వన్నారెడ్డి ..

**కనేకల్ (తెలుగోడు), జనవరి 28 :**
ఈ నెల 30వ తేదీ శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ భవనంలోనిర్వహించే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని కనేకల్ మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టిడిపి మండల కన్వీనర్ వన్నారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయదుర్గం నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ జరుగుతుంది కావున కనేకల్ మండల ప్రజలు ఏ సమస్యలు ఉన్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం వల్ల ఆ సమస్యలు తక్షణమే పరిష్కారం అవ్వడానికి వీలు ఉంటుందన్నారు. ఉదయం 10 :30 నిమిషాలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని కాబట్టి మండలంలో సమస్యలు ఉన్న ప్రజలు, అన్ని శాఖల అధికారులు తప్పకుండా ఈ కార్యక్రమానికి హాజరు అవ్వాలని పిలుపునిచ్చారు. భూమికి సంబంధించిన సమస్యలు, పోలీస్ శాఖకు సంబంధించిన సమస్యలు, విద్యుత్ శాఖ మరియు ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలు ఉన్న ఎమ్మెల్యే దిష్టికి తీసుకురావచ్చు అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగపరుచుకోవాలి అన్నారు.

# వన్యప్రాణులకు అడవులే ఆవాసం

### అడవులను సంరక్షిద్దాం.. వన్యప్రాణులను కాపాడుదాం.. అడవులకు నిప్పుబిబి మానవాళికి ముప్పు .. అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు.. అటవీ శాఖ అధికారి నారపరెడ్డి ..

**యాడికి (తెలుగోడు), జనవరి 28 :**
మానవుని అనాలోచిత నిర్ణయాల వలన అడవికి నిప్పు రాజేయడం వలన అక్కడ నివసించే వన్యప్రాణులు , చెట్లు మాడి మసై మానవాళి మనుగడకు తీవ్ర నష్టాన్ని కలగజేస్తుందని అటవీ శాఖ అధికారి నారపరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కోనుప్పలపాడు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణ యందు సర్పంచ్ రామ లక్ష్మమ్మ ఆధ్వర్యంలో అడవులకు నిప్పు పెట్టడం వలన కలిగే వివిధ దుష్ఫలితాల గురించి ప్రజలకు అవగాహన కలిగించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులు ఉండటం వలన చెట్ల నుండి వచ్చే ప్రాణవాయువు మానవాళికి ఆరోగ్యంతో పాటు స్వచ్ఛమైన గాలిని ఇస్తుందని , అక్కడ ఆవాసం ఏర్పరచుకొని వివిధ వన్యప్రాణులు జీవించడం , ఆ చెట్ల వలన సకాలంలో వర్షాలు కురవడం తో మానవాళికి కలిగే వివిధ సత్ఫలితాల గురించి ప్రజలకు విసిదీకరించారు.
రైతులు తాము పండించే పంటలపై వన్యప్రాణులు నష్టం కలగజేస్తే వాటికి అయ్యే ఖర్చును ప్రభుత్వం భరించేలా తగు చర్యలు తీసుకుంటుందని , నగరాలలో స్వచ్ఛమైన గాలి కోసం వేల రూపాయలు ఖర్చు చేస్తుండడం ప్రతి ఒక్కరూ గమనించాలని , సమృద్ధిగా ఉన్న చెట్లు , దట్టంగా ఉండే అడవుల నుండి వచ్చే స్వచ్ఛమైన గాలితో ప్రతి జీవి ఆరోగ్యంగా జీవిస్తుందని , అందులో మానవుడు కూడా ఉండడం విశేషమని ఆయన అన్నారు. అనాలోచితంగా అడవులకు నిప్పు పెట్టడం చట్టరీత్యా నేరమని , ప్రమాదవశాత్తు నిప్పు రగిలితే వెంటనే ఆర్పే ప్రయత్నం చేయాలని , తమకు తగు సమాచారం అందజేయాలని , వారికి తగిన పారితోషికం అందజేస్తామని ఆయన అన్నారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ పథకం కింద వన్య ప్రాణుల దాహార్తిని తీర్చేందుకు నీటి కుంటలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమం స్థానికుల సహాయ సహకారాలతో నిర్వహిస్తామని తమకు ప్రజలు సహకరించాలని ఆయన పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారికే రామలక్ష్మమ్మ , అటవి శాఖ సిబ్బంది చంద్రశేఖర్ , రామాంజనేయులు , ప్రతాప్ తిమ్మప్ప , గ్రామ ప్రజలు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తునన అటవీ శాఖ అధికారి నారపరెడ్డి

# గుంతకల్లులో వస్త్ర దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం

**గుంతకల్లు (తెలుగోడు), జనవరి 28 :**
గుంతకల్లు పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మమ్మీ డాడీ వస్త్ర దుకాణం లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. లక్షలాది రూపాయల వస్త్రాలు పూర్తిగా దగ్ధం అయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు గంటల తరబడి యత్నిస్తున్నారు. అయితే మంటలు అదుపు కాకపోగా దుకాణంలో నుంచి ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. రెండు ఫైర్ ఇంజన్లు దుకాణం వద్దకు చేరుకొని ఫైర్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. దుకాణంలో పనిచేస్తున్న వర్కర్లు భయంతో బయటకు పరుగులు తీయడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఓవైపు అంధకారం లో ఎగిసిపడుతున్న మంటలను చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు చేరుకున్నారు. పోలీసులు సంఘటనా స్థలం నుంచి వెల్లిపోవాలని సూచిస్తున్నారు.

# మాలధారణ భక్తులకు దుప్పట్లు పంపిణీ

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 28 :**
నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్స్ నిర్మలమురళి ఆధ్వర్యంలో మాల ధారణ స్వాములకు దుప్పట్లు, టవల్స్, వాటర్ బాటిల్స్ పండ్లు దక్షిణ అందించారు. ట్రస్ట్ సభ్యులు కల్లుమడి రవీంద్రనాథ్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. బుధవారం ఆదర్శనగర్‌లోని పుట్టినిల్లు ఆశ్రమంలో దాదాపు 25 మంది మాలాధారణ శివస్వాములకు వీటిని అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో మాలాధారణ వేసుకున్న భక్తులకు దేవుడి దయవల్ల సహాయం అందించే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. సహకరిస్తున్న ట్రస్టు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాల ధారణ వేసిన భక్తుల కుటుంబాలకు, సమాజంలో ఉండే ప్రజలందరికీ మంచి జరగాలని ఆ దేవుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. వీలున్న ప్రతి ఒక్కరు అవసరంలోనూ ఆపదలోనూ ఉన్న వారికి ఏదో ఒక రూపంలో సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జగదీష్ శివస్వామి, శివ స్వాములు పాల్గొన్నారు.



మాల ధారణ స్వాములకు దుప్పట్లు, టవల్స్, వాటర్ బాటిల్స్, పండ్లు అందిస్తున్న నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్స్ నిర్మలమురళి

# హిందువులు దేవాలయ దర్శనాన్ని దినచర్యగా చేసుకోవాలి

### శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రం సందర్శన .. మైసూరు దత్తపీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ..

**పామిడి (తెలుగోడు), జనవరి 28 :**
హిందువులు దేవాలయ దర్శనాన్ని తమ దినచర్యగా చేసుకోవాలని కనీసం శుక్ర, శనివారాల్లోనైనా ఆలయాలను దర్శించుకోవాల్సిన బాధ్యత ఎంతైనావుందని అవధూత, మైసూరు దత్తపీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ పేర్కొన్నారు. శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రాన్ని బుధవారం సందర్శించిన అవధూత మైసూరు దత్తపీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ సర్వ దేవతలకు ప్రత్యేక పూజలు, హారతులు చేపట్టి గురువుల మార్గదర్శకాన్ని అనుసరించి జీవించడమే సార్థక జీవితం అంటూ భక్తులకు సందేశాన్ని ఇచ్చారు. పిల్లలకు రామాయణం, మహాభారతం, భాగవతం, భగవద్గీత వంటి మహాగ్రంథాల్లోని ధార్మిక ఆధ్యాత్మిక విలువలను పెంపొందించే బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. జీవితంలో ఎంత సంపాదించాం అన్నది ముఖ్యం కాదని సంపాదించిన దానిలో కొంత దేవాలయాల అభివృద్ధి, దైవిక కార్యక్రమాలకు వినియోగించాలని సూచించారు. ఈలోకం నుండి ఏదీ మన వెంట తీసుకుపోమని అయినప్పటికీ భౌతిక సుఖసంతోషాల వెనుక పరితపిస్తూ దైవకార్యాలకు దూరమవుతున్న పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 2న పామిడిలో జరుగనున్న శ్రీ భోగేశ్వర కల్యాణం కళ్యాణోత్సవం విజయవంతంగా జరగాలని స్వామీజీ దివ్య ఆశీర్వాదాలు అందించారు. అంతకుముందు అవధూత మైసూరు దత్తపీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీకి ఆలయ కమిటీ అధ్యక్షురాలు సీతమ్మ, కార్యదర్శులు, ఎన్.ఎస్.ఎం.శ్రీధర్, ఎం.హెచ్.లక్ష్మీనారాయణరెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా స్వామీజీ దత్తాత్రేయస్వామి, అనఘా దేవి, కార్యసిద్ధి ఆంజనేయస్వామి, నవగ్రహ దేవతలకు పూజలు, హారతులు నిర్వహించారు.



దత్తాత్రేయస్వామి, అనఘాదేవిని పూజిస్తున్న దత్తపీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ



కార్యసిద్ధి ఆంజనేయస్వామికి హారతి ఇస్తున్న దత్తపీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ



భక్తులకు సందేశాన్ని ఇస్తున్న దత్తపీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ. స్వామీజీని దర్శించుకునేందు దేవాలయానికి తరలివచ్చిన భక్తులు

# యూరియా అధిక వాడడంతో భూసారం తగ్గుదల

### జిల్లా వ్యవసాయ అధికారి ఎం. రవి..

**కనేకల్ (తెలుగోడు), జనవరి 28 :**
అధిక దిగుబడులకు ఆశపడి అధిక మొత్తంలో పంటలపై యూరియా వాడడం వల్ల భూసారం తగ్గిపోయి పంటలు దిబ్బడి క్రమంగా తగ్గిపోతుందని జిల్లా వ్యవసాయ అధికారి ఎం రవి అన్నారు. రైతులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. అదే విధంగా పంటల మార్పు చేపట్టాలన్నారు. మండల పరిధిలోని బ్రహ్మసముద్రం గ్రామంలో బుధవారం రైతు సేవా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ఎం రవి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అందులో భాగంగా పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి జగదీష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. కనేకల్ మండలంలోని రైతులు పంటల సాగు అద్భుతంగా చేపట్టి అధిక దిగుబడులు సాధిస్తున్నారని అయితే యూరియా,పెస్టిసైడ్స్అధిక శాతం వాడడం వల్ల భూస్వారం తగ్గిపోయి పంటలు దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి అవసరం మేరకే మందులు వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా పచ్చ రొట్టెలు వాడడం ద్వారా కూడా పంటలకు నత్రజని అందుతుందని తెలిపారు. అదే విధంగా ప్రస్తుతం రవి సీజన్లో పండించిన ప్రతి పంటను పరిశీలించి ఈ పంట నమోదు వివరాలను వాటిని తెలుసుకున్నారు. మండల వ్యాప్తంగా సాగులో ఉన్నటువంటి ప్రతి పంట వివరాలను ఈ పంటలు నమోదు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్ఎస్కే సిబ్బందిని ఆదేశించారు. ఆర్ ఎస్ కే సిబ్బంది ద్వారా ఈ కేవైసీ సైతం తప్పకుండా చేయించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి జగదీష్ బాబుతో పాటు, ఆర్ఎస్కే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటలపై అవగాహన కల్పిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి రవి



రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి రవి



శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు శ్రీ నిధి భట్టాచార్యులు.

# శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**అమరాపురం (తెలుగోడు), జనవరి 28 :**

ఈనెల 27 నుండి ఫిబ్రవరి 5 వరకు శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రధాన అర్చకులు శ్రీనిధి భట్టాచార్యులు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బి. వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు ఎం. భరతరాజ్, కార్యదర్శి ఎస్.కె. చంద్రశేఖర్, సహకార దర్శి ఎం.కే రాఘవేంద్ర, కోశాధికారి కె.పి. బాలాజీ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారి కృపకుపాత్రులు కావాలని ఆర్యవైశ్య సంఘం వారు కోరారు. ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 1.40 గంటలకు శ్రీ స్వామివారి బ్రహ్మరథోత్సవం నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



మండల పరిషత్ కార్యాలయం

# 4న ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నికలు

**నోటిఫికేషన్ జారీ..**
**ఎన్నికల కమీషనర్ నీలం సాహ్ని..**

**రొళ్ల (తెలుగోడు), జనవరి 28 :**

మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పదవుల ఎన్నికకు సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని బుధవారం జారీ చేసారు. వైసిపికి చెందిన ఎంపీపీ కవిత, వైస్ ఎంపీపీలు నాగరాజు, రత్నమ్మ,పై సొంత పార్టీ ఎంపీటీసీలు అక్టోబర్ 29న అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గిన విషయం తెలిసిందే. పాలకవర్గం రద్దుకాగా అప్పటినుంచి మండల పరిషత్ నిధులకు సంబంధించిన ఎటువంటి అభివృద్ధి పనులకు నోచుకోలేదు. గతంలో చేసిన పనులకు కూడా బిల్లులు చెల్లింపులు ఆగిపోయాయి. ఈమెరకు ఎంపీపీ,వైస్ ఎంపీపీలను ఎన్నుకోవడానికి బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ నుండి ఉత్తర్వులు అందాయి.ఫిబ్రవరి 4న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.



# నేడు రత్నగిరిలో శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ

**ఆహ్వానించిన రత్నగిరి మహా సంస్థానం, వాల్మీకులు**

**రొళ్ల (తెలుగోడు), జనవరి 28 :**

రత్నగిరిలో గురువారం పెద్ద ఎత్తున వాల్మీకి మహర్షి నూతన శిలావిగ్రహ ప్రతిష్ఠ చేయనున్నట్లు రత్నగిరి మహా సంస్థానం, వాల్మీకులు, గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు, వాల్మీకిలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజల నేతృత్వంలో, శ్రీ వాల్మీకి మహర్షి నూతన శిలావిగ్రహ స్థిరప్రతిష్ఠ మహోత్సవం గురువారం, ఘనంగా నిర్వహించదానికి ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం, విగ్రహ స్థిరీకరణ, యాగేశ్వరారాధన, ప్రతిష్టాంగ హోమం మధ్యాహ్నం, ప్రాణప్రతిష్ఠ, నేత్రోన్మిలనం, బలిహరణం, పూర్ణాహుతి, కలశోధకమార్జనం, నూటెనిమిది కలశాల అభిషేకం, పూజా, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం, అన్నసంతర్పణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో, అందరూ పాల్గొని, భగవంతుని కృపకు పాత్రులు కావాలని, కోరారు



ఆహ్వానపత్రిక అందిస్తున్న దృశ్యం

# యూరియా వినియోగం, పంట నమోదుపై అవగాహన

**మండల వ్యవసాయ అధికారి నాగరాజు..**

**అగళి (తెలుగోడు), జనవరి 28 :**

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా యూరియా వినియోగం, ఈ పంట నమోదు, ఏపీ ఎయిమ్స్ యాప్, ఏపీ ఫార్మర్ రిజిస్ట్రీ, పాడిపంటల మాసపత్రిక గురించి పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం రావుడి, బుధవారం ఇనగలూరు గ్రామాల్లో నిర్వహించారు. అందులో భాగంగా వ్యవసాయ అధికారి నాగరాజు రావుడి, ఇనగలూరు గ్రామాలలో రైతు సేవా కేంద్ర సిబ్బందితో ఈపంట నమోదు, ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్, ఏపీ ఎయిమ్స్ యాప్ డౌన్లోడ్, పాడిపంటల మ్యాగజైన్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన సమయంలోపు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చారు. రావుడి, ఇనగలూరులో రాగి పంటను రైతులతో కలిసి సందర్శించి రాగి లో పాటించవలసిన నూతన సాంకేతిక పద్ధతుల గురించి, ప్రకృతి, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు అయినా ఘన,ద్రవబీజామృతాలు, కషాయాల గురించి వివరంగా తెలియజేయడం జరిగింది. ఈ పంట నమోదు గురించి తెలుపుతూ రైతులు పండించే పంటలను రైతు సేవా కేంద్ర సిబ్బంది ద్వారా నమోదు చేసుకోవాలి అని ఇది పంటల బీమా, నష్టపరిహారం,ఇతర ప్రయోజనాలు పొందడానికి సహాయపడుతుందని, యూరియాకి బదులుగా ఘన,ద్రవజీవామృతాలను వాడాలని తప్పని పరిస్థితిలో మాత్రమే యూరియాను పంట దశను బట్టి అవసరమైనంతవరకు మాత్రమే దఫా, దఫాలుగా వేయాలని అధికంగా వేయడం ద్వారా తెగుళ్ళు, పురుగులు వచ్చి పెట్టుబడి పెరుగుతుందని యూరియాకు బదులుగా నానో యూరియా, నానో డిఏపి,సేంద్రియ ఎరువులు వాడాలని, రైతులు ఏపి ఎయిమ్స్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని ఈ యాప్ ద్వారా పంటల నమోదు గురించి, పథకాల గురించి, వాతావరణం గురించి, మార్కెట్ ధరలు, వివిధ పంటలలో పాటించవలసిన నూతన యాజమాన్య పద్ధతులు గురించి తెలుసుకోవచ్చు అని, పాడిపంటలు మాస పత్రిక ద్వారా రైతులు వ్యవసాయానికి సంబంధించిన కొత్త విషయాలు తెలుసుకోవచ్చు. ఇది వ్యవసాయాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుందని కావున రైతు సోదరులు ఈ మాస పత్రిక సంవత్సరానికి 300 రూపాయలు చందా చెల్లించి రైతు సేవ కేంద్రాలలో నమోదు చేసుకోవాలని, ఏపి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా రైతులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందవచ్చుని ఇంకా మండలంలో చాలా మంది రిజిస్ట్రేషన్ చేసుకోలేదని భూమి ఉన్న ప్రతి ఒక రైతు కూడా రైతు సేవ కేంద్రంలో సంప్రదించి ఈ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఇది ఉంటేనే రాబోయే రోజులలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మరియు ఇతర పథకాలు పొందే అవకాశం ఉందని రైతులకు పూర్తిగా అవగాహన కల్పించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రైతులు, రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న వ్యవసాయాధికారి నాగరాజు




రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి నాగరాజు

# ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**ఆర్డీవో మహేష్..**

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 28 :**

ప్రజా సమస్యలను నిర్ణిత గడువులోపు పరిష్కరించేలా నిర్లక్ష్యం లేకుండా చర్యలు చేపట్టాలని ధర్మవరం ఆర్డీవో మహేష్ అధికారులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో ధర్మవరం ఆర్డీవో మహేష్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా తహసీల్దారు కార్యాలయాన్ని సందర్శించిన ఆయన రికార్డులు, మ్యూటేషన్ రిజిస్టర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన గ్రీవెన్స్?లను గడువులోపు పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అనంతరం గ్రామంలో 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటింటా రేషన్ బియ్యం పంపిణీ జరుగుతున్న తీరును ఆయన పర్యవేక్షించారు. వృద్ధుల వద్దకే రేషన్ చేరడం శుభపరిణామమని అన్నారు.తదుపరి అంగన్?వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలు, గర్భిణీలకు అందుతున్న పోషకాహార నాణ్యతను పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్వర్ణలత, సర్వేయర్ జోసెఫ్, వీఆర్వో రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో మహేష్



అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకుంటున్న ర్డీవో మహేష్

# తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి

**మంత్రి నారా లోకేష్‌ను కలిసిన జిల్లా ఉపాధ్యక్షురాలు రత్నమ్మ నరసింహమూర్తి. .**

**అమరాపురం (తెలుగోడు), జనవరి 28 :**

మడకశిర నియోజకవర్గంలో కార్యకర్తలకు అందుబాటులో ఉండి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచించారని జిల్లా ఉపాధ్యక్షురాలు రత్నమ్మ నరసింహమూర్తి తెలిపారు. అమరావతి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మంత్రిని కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షురాలు రత్నమ్మ నరసింహమూర్తి అమరాపురంలో మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో తీసుకువెళ్లాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తమ పార్టీ అభ్యర్థులను గెలుపుకు విజయం సాధించేందుకు కృషి చేయాలని వారు తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు లభిస్తాయని పార్టీ కోసం కలిసికట్టుగా అందరూ పని చేయాలని తెలిపారని వారు తెలిపారు.




విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసిన జిల్లా ఉపాధ్యక్షురాలు రత్నమ్మ, నరసింహమూర్తి

# నారాయణ నాయక్‌కు ఎక్సైజ్ ఎస్సై ఉద్యోగం

**గ్రూప్ -2లో ప్రతిభచాటిన పంచాయతీ కార్యదర్శి నారాయణ నాయక్..**

**నల్లమాడ (తెలుగోడు), జనవరి 28 :**

మండలంలోని కుటాలపల్లికి చెందిన నారాయణ నాయక్ గ్రూప్-2 లో ప్రతిభ చాటి ఎక్సైజ్ ఎస్సై ఉద్యోగం సాధించారు. పంచాయతీ కార్యదర్శిగా ఉన్న నారాయణ నాయక్ పట్టుదలతో గ్రూప్ -2 ఉద్యోగం సాధించడం కోసం రాత్రింబవళ్లు శ్రమించి ప్రతిభను చాటారు. నిరుపేద కుటుంబానికి చెందిన నారాయణ నాయక్ ముందు నుంచి చదువులో రాణిస్తూ పట్టుదలతో అనుకున్నది సాధించేవాడని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో నారాయణ నాయక్, వారి కుటుంబీకులను పూలమాలలు దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అఖిలభారత బంజారా సేవా సమితి మండల అధ్యక్షుడు మహేష్ నాయక్ మాట్లాడుతూ మారుమూల గ్రామమైన కుటాలపల్లి నుండి నారాయణ నాయక గ్రూప్ 2 ఉద్యోగం సాధించడం గ్రామానికి గర్వకారణం అన్నారు. కేవలం వ్యవసాయం, కూలి పనులు చేసుకుంటూనే చాలామంది బంజారా బిడ్డలు విద్యలో రాణిస్తూ ప్రతిభను చాటుతున్నారన్నారు. అలాంటి వారిలో నారాయణ నాయక్ కూడా ఒకరన్నారు. ఎక్సైజ్ శాఖలో ఉద్యోగాన్ని సాధించిన నారాయణ నాయక్ భవిష్యత్తులో మరిన్ని అత్యుత్తమ స్థానాలను అధిరోహించాలని మహేష్ నాయక్ కోరారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



గ్రూప్ -2లో ప్రతిభచాటిన నారాయణ నాయక్, తల్లిదండ్రులు.



నారాయణ నాయక్‌ను సత్కరిస్తున్న గ్రామస్తులు. ఎక్సైజ్ ఎస్సైగా నియామకమైన నారాయణతో గ్రామస్తులు



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ నాయకులు

# మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలి

**ఏ పి టి ఫ్ డిమాండ్**

**..రొళ్ల (తెలుగోడు), జనవరి 28 :**

ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే మధ్యంతర భృతి 30 శాతం ప్రకటించాలని, పి ఆర్ సి కమిషన్ నియమించాలని ఏపీ టి ఎఫ్ జిల్లా కార్యదర్శి యంజారప్ప, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుధాకర్, ఆంజనేయులు ప్రభుత్వాన్ని బుధవారం డిమాండ్ చేశారు.వారు మండలం లోని వివిధ పాఠశాలలో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పి ఆర్ సి కమిషన్ నియమించాలని, 30 శాతం ఐ ర్ ప్రకటించాలని, అలాగే ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు, టెట్ మినహాయించాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో ఏపీటి ఎఫ్ నాయకులు శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి, తిప్పేస్వామి, గట్టు శ్రీనివాసులు, రూబీయా నాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



హనుమంతుని తిరువీధి ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

# వైభవంగా శ్రీ హనుమంతుని తిరువీధి ఉత్సవం

**అమరాపురం (తెలుగోడు), జనవరి 28 :**

అమరాపురంలో వెలసిన శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారికి అభిషేకం , ధ్వజారోహణం, శ్రీ హనుమంతుని తిరువీధి ఉత్సవం, తదితర పూజా కార్యక్రమాలు ప్రధానార్చకులు శ్రీనిధి భట్టాచార్యులు నిర్వహించారు. మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలు వచ్చిన భక్తాదులకు అందజేశారు.. అమరాపురం పట్టణంలో శ్రీ హనుమంత వాహనోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.




మొక్కలు నాటుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థినీలు

# సడ్లపల్లిలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ ప్రోగ్రాం

**అమరాపురం (తెలుగోడు), జనవరి 28 :**

హిందూపురం బాలాజీ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నాలుగవ రోజు సడ్లపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ ప్రోగ్రాం లో విద్యార్థినీలు మొక్కలు నాటారు. ప్రాథమిక పాఠశాల ఆవరణలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమాలు ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వీరభద్రప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ భాస్కర్ మమత కార్తికేది విమల సంతోషిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




సడ్లపల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

# దేవాలయాల పునర్నిర్మాణానికి నిధులివ్వండి

**మాజీ మంత్రి డాక్టర్ పల్లె ..**

**పుట్టపర్తి (తెలుగోడు), జనవరి 28 :**

పుట్టపర్తి నియోజకవర్గంలోని పురాతనమైన ఆలయాలను పునరుద్ధరన, పునర్నిర్మాణం ,ధూప దీప నైవేద్యాల కోసం పూజారులకు నెలసరి వేతనాలు తగిన నిధులు మంజూరు చేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పలువురు మంత్రులను కోరారు. విజయవాడలోని అమరావతి రాజధాని సచివాలయంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలిశారు.్ 10వ ..14 వ శతాబ్దం నాటి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ శాసనాలను అన్యాక్రాంతమైన భూములను కాపాడాలని కోరారు నియోజకవర్గంలో దేవాలయాల పునర్నిర్మాణానికి దేవాదాయ శాఖ ద్వారా లేదా టీటీడీ ద్వారా తగిన నిధులు మంజూరు చేయాలని ఆ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా కోరారు.

# ఆర్థిక ఇబ్బందులతో దంపతుల ఆత్మహత్యాయత్నం

**భర్త మృతి, భార్య పరిస్థితి విషమం..**

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 28 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని కంబళదిన్నె గ్రామంలో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక దంపతులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన హృదయవిదారక ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ ఘటనలో భర్త మృతి చెందగా, భార్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామానికి చెందిన కురవ బీరప్ప, ఆయన భార్య కురవ బీరమ్మ గత కొంతకాలంగా బంధువుల వద్ద తీసుకున్న అప్పులు, కుటుంబ ఆర్థిక సమస్యల కారణంగా తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం ఇంట్లో ఉన్న పురుగుల మందును ఇద్దరూ సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ విషయం గమనించిన వారి కుమారుడు వెంకటేష్ వెంటనే బంధువుల సహాయంతో 108 అంబులెన్స్?కు సమాచారం అందించి, దంపతులను ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కురవ బీరప్ప మృతి చెందగా, ఆయన భార్య కురవ బీరమ్మ పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై మృతుడి కుమారుడు వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పెద్దకడబూరు ఎస్?ఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.


పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న కురవ బీరప్ప


గౌనోరి కార్తీక్‌ను సన్మానించిన బంధువులు, మిత్రులు

# గ్రూప్ -2 ఫలితాల్లో సత్తా చాటిన గౌనోరి కార్తీక్

**అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ఉద్యోగం..**
**ప్రశంసలజల్లు కురిపిస్తున్న బంధువులు, గ్రామస్తులు..**


**తనకల్లు (తెలుగోడు), జనవరి 28 :**
తనకల్లు మండల పరిధిలోని గోవిందువారి పల్లికి చెందిన గౌనోరి కార్తీక్ గ్రూప్ -2 ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించాడు. దీంతో సమీప బంధువులు గ్రామస్తులు మిత్రులు ప్రశంసల జల్లు కురిపించారు. తల్లిదండ్రులు సుబ్బమ్మ శివరామల పెద్ద కుమారుడు గోనోరి కార్తీక్ కుటుంబ పరిస్థితులు అంతంత మాత్రమే. ఆవుల మేపి వాటి ద్వారా వచ్చే పాలు అమ్ముకొని ఇద్దరి కుమారులను చదివించుకుంటూ కుటుంబ పోషణ చూసుకుంటూ ఉన్నంతలో ఆనందంగా గడుపుతున్నారు. కార్తీక్ నానమ్మ పసిపిల్లలైన మనవళ్లకు బువ్వ పెడుతూ వారి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని మెల్లగా మనవళ్ల మనుషులో నింపింది . చిన్నప్పటి నుండి గౌనోరి కార్తీక్ కసిగా పట్టుదలతో విద్య అభ్యసించి నేడు గ్రూపు-2 ఫలితాల్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ఉద్యోగం ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ నా చుట్టూ పరిస్థితితుల తోపాటు మండల పరిస్థితి దృష్టిలో పెట్టుకుని వీలైనంతవరకు ఉన్నత స్థానంలో నిలిపేందుకు ప్రయత్నిస్తానని కష్టంలో ఉన్న వారికి సమస్య పరిష్కార దిశలో ఉన్నంతలో చేదోడుగా ఉంటానని తెలిపారు.


గౌనోరి కార్తీక్‌ను సన్మానించిన బంధువులు, మిత్రులు

# కందుల కొనుగోళ్లపై రైతులందరికీ సమాచారం ఇవ్వండ

**ఎమ్మెల్యే సునీత..**

**ఆత్మకూరు (తెలుగోడు), జనవరి 28 :**
కందుల కొనుగోళ్లపై రైతులందరకీ సమాచారం ఇవ్వాలని.. క్షేత్రస్థాయిలో సిబ్బంది దీనిపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత అదికారులను ఆదేశించారు. ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. అక్కడ కందులు విక్రయించేందుకు వచ్చిన రైతులతో మాట్లాడారు. మార్క్ ఫెడ్ ప్రతినిధులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కందులు విక్రయించేందుకు వస్తున్న రైతులకు ఇబ్బందులు లేకుండా చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వం మార్కెట్ ధర కంటే ఎక్కువగా మద్దతు ధర కల్పిస్తూ కొనుగోలు చేపడుతోందన్నారు. ఇలాంటి సమయంలో రైతులకు దీనిపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలన్నారు. ఈ ఏడాది కంది పంట ఎక్కువగా సాగు చేశారని.. దిగుబడి కూడా బాగా వచ్చిందన్నారు. ఇలాంటి సమయంలో రైతులకు మద్దతు ధర లభిస్తే.. లాభాలు చూస్తారన్నారు. దీనిపై స్థానికంగా ఉన్న వ్యవసాయ అనుబంధశాఖల అధికారులు ప్రచారం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఆత్మకూరు మండలంలోని పలువురు టీడీపీ నాయకుల కుటుంబాలను పరామర్శించారు. గొరిదిండ్ల గ్రామంలో అనుమక్క గత 2రోజుల క్రితం మరణించగా.. గ్రామానికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ముట్టాల గ్రామానికి చెందిన గంతి లింగన్న అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకుని.. వారి నివాసానికి వెళ్లారు. చికిత్సల తర్వాత ఆరోగ్యం ఎలా ఉందన్నది అడిగి తెలుసుకున్నారు. మరోవైపు ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఓరగంటి వినయ్ కుమార్ స్టేట్ లెవెల్ పారా అథ్లెటిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. షార్ట్ పుట్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన వినయ్ కుమార్ ను స్థానిక మండల నాయకులు, ఎస్పై తో కలిసి సన్మానించారు. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.


కందుల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సునీత

# వైభవంగా శ్రీ చింతలముని నల్లారెడ్డి స్వామి దశమి మహోత్సవం

**భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం ..**
**అన్నదానం, భజనలతో దివ్య వాతావరణం..**

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 28 :**
పెద్దకడబూరు గ్రామంలో వెలసిన ఆరాధ్యదైవం శ్రీ చింతలముని నల్లారెడ్డి స్వామి దశమి మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయం పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం ఆలయ అర్చకులు స్వామివారికి జలాభిషేకం, క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, ఆకుపూజ, కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

దశమి సందర్భంగా గ్రామంతోపాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు మొక్కులు తీర్చుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. సాయంత్రం మహోత్సవంలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వందలాది మంది భక్తులు అన్నదానంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. రాత్రి ప్రత్యేక భజన బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన భజన కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తిగీతాలు, హరినామ సంకీర్తనలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. దశమి మహోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ చింతలముని నల్లారెడ్డి స్వామి ఆలయాన్ని విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. రంగురంగుల దీపాల కాంతులతో ఆలయం దివ్యంగా మెరిసింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పెద్దలు, గ్రామ ప్రముఖులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.


ప్రత్యేక పూజలు అందుకున్న శ్రీ చింతలముని నల్లారెడ్డి స్వామి

# గ్రూప్-2 ఫలితాల్లో కోసిగి అభ్యర్థుల ప్రతిభ

**గ్రూప్-2 ఫలితాల్లో సత్తా చాటిన ఆణిముత్యాలు...**

**కోసిగి (తెలుగోడు), జనవరి 28 :**
కొందరు ఒకపక్క ఉద్యోగం చేస్తూనే ఉన్నత స్థాయికి వెళ్లాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడ్డారు. అనుకున్న లక్ష్యం సాధించారు.రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో ఉమ్మడి కర్నూలు జిల్లా కోసిగి మండలానికి చెందిన పలువురు అభ్యర్థులు ర్యాంకులు సాధించారు. దీంతో వారి కుటుంబ సభ్యుల్లో ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి.ఉన్న సమయంలోనే ప్రణాళిక బద్ధంగా చదవడం, విషయాన్ని అర్థం చేసుకుని పోటీ పరీక్షలు రాయడం ద్వారా ర్యాంకులు సాధించవచ్చు అంటున్నారు. కోసిగి మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన రెండవ వార్డుకు చెందిన బోయ ఆంజనేయులు డిప్యూటీ తాసిల్దార్ గా ఉద్యోగం సాధించాడు..అలాగే దుర్గా నగర్ కు చెందిన శ్రీనివాసులు గ్రూప్-2లో ఫలితాల్లో ప్రతిభ చాటి సీనియర్ ఆడిటర్ ఆఫీసర్ గా ఎంపికయ్యారు. ఎస్.ఆర్ ఉరుకుందప్ప,లక్ష్మి కుమారుడైన పేద కుటుంబం నుంచి వచ్చి,అనేక సవాళ్లు ఎదుర్కొని ఈ విజయం సాధించారు..అనంతరం కడేపాళ్యం వీధికి చెందిన బౌనాసి ప్రభుదాస్,సుశీలమ్మ కుమారుడైన బౌనాసి సుమంత్ కుమార్ గ్రూప్-2 ఫలితాల్లో ప్రతిభ చాటి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా ఎన్నికయ్యారు..ఆ కష్టానికి ప్రతిఫలమే ఈ విజయం అని నిరక్షరాసత్య మండలం నుండి గ్రూప్-2 కు ఎన్నిక కావడం గొప్ప విషయం అని బంధువులు, స్నేహితులు,గ్రామస్తులు అభినందించారు..


డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికయిన బోయ ఆంజనేయులు | అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా ఎంపికయిన బౌనాసి సుమంత్ కుమార్ | సీనియర్ ఆడిటర్ ఆఫీసర్‌గా ఎంపికయిన శ్రీనివాసులు

# వైభవంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి 31 వ వార్షికోత్సవం

**హోమం కళాశాల పూజ..**

**అమరాపురం (తెలుగోడు), జనవరి 28 :**
అమరాపురంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం 31వ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకం, శాంతి హోమం, సహస్ర నామార్చన పూజా కార్యక్రమాలు శ్రీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు హరీష్ భట్టాచార్యులు, నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, ఏక వార పూజ, రుద్రాభిషేకం, శాంతి హోమం, కళాశాల పూజలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి పూలతో అలంకరణ, మహా మంగళహారతి తీర్థప్రసాదాలు అందజేశారు.



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవికి పూలతో


శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి హోమం పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# మోడల్ ప్రైమరీ స్కూల్లో బాలా ఆర్ట్లు

**పరిశీలించిన ఎంఈఓ -2 చంద్రశేఖర్ నాయుడు..**

**అగలి (తెలుగోడు), జనవరి 28 :**
మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల గోడలకు బాలా ఆర్ట్లు వేస్తున్నట్లు ఎంఇఓ- 2 చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. బుధవారం అగళి ఆదర్శ ప్రైమరీ పాఠశాలలో గోడలకు వేసిన చిత్రాలను ఆయన పరిశీలించారు. చిత్రాల ద్వారా విద్యార్థులకు నైపుణ్యతను పెంచుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఆదేశాలతో ప్రతి పాఠశాలకు 85 చిత్రాలను వేస్తారన్నారు. అదేవిధంగా మండలంలోని 37 ప్రాథమిక పాఠశాలలలో వేస్తారని అన్నారు. బాల ఆర్ట్స్ వేసే వారికి ప్రధానోపాధ్యాయులు టీ కాఫీ భోజన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అన్నివిదాలా వారికి సహకరించి పాఠశాలలో అనువైన గోడలపైన, ఆరుబయట,వరండాల్లో ను చిత్రాలను వేయించాలని అన్నారు.ఈ చిత్రాలను రోజు విద్యార్థులు చూస్తారని దానికి తోడు ఉపాధ్యాయులు కూడా వాటి గురించి విద్యార్థులకు వివరించినట్లయితే జ్ఞానోదయం మెరుగు పడుతుందని అన్నారు.



గోడలపై వేసిన బాలా ఆర్ట్ చిత్రాలు


బాలా ఆర్ట్ చిత్రాలను పరిశీలిస్తున్న ఎంఈఓ -2 చంద్రశేఖర్ నాయుడు. బాలా ఆర్ట్ వేసిన విద్యార్థితో మాట్లాడుతున్న ఎంఈఓ -2 చంద్రశేఖర్ నాయుడు


ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికైన సాలె ధనుంజయ

# ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికైన సాలె ధనుంజయ

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 28 :**
పెద్దకడబూరు గ్రామానికి చెందిన సాలె ధనుంజయ గ్రూప్--2 పరీక్షల్లో ప్రతిభ కనబరచి జోన్-4 ఎక్సైజ్ సబ్ ఇన్?స్పెక్టర్?గా ఎంపికై గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. నిరుపేద కుటుంబ నేపథ్యానికి చెందిన ధనుంజయ తల్లిదండ్రులు రాధమ్మ, రంగన్నలు తహశీల్దార్ కార్యాలయానికి సమీపంలో ఒక చిన్న టీ కొట్టు నిర్వహిస్తూ, అనేక కష్టనష్టాల మధ్య తమ పెద్ద కుమారుడైన ధనుంజయను బీటెక్ వరకు చదివించారు. తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తించిన ధనుంజయ పట్టుదలతో చదువుపై దృష్టి సారించి, నిరంతర కృషితో ఈ గొప్ప విజయాన్ని సాధించారు. సామాన్య కుటుంబంలో పుట్టి, కష్టసాధ్యమైన ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడం ద్వారా యువతకు ఆదర్శంగా నిలిచిన ధనుంజయను కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు, ముఖ్యంగా పాత్రికేయ మిత్రులు హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆనందోత్సాహాల వాతావరణం నెలకొంది. ధనుంజయ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు.



# తెప్పపై శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి కటాక్షం

**తిరుపతి, (తెలుగోడు), జనవరి 28 :**
గోవిందరాజస్వామి తెప్పోత్సవాల్లో భాగంగా మూడో రోజు బుధవారం శ్రీ కల్యాణవేంకటేశ్వరస్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు స్వామివారు ఉభయదేవేరులతో కలిసి తెప్పపై విహరించారు అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు.

పుష్కరిణిలో స్వామివారు ఐదు చుట్లు తిరిగి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అదేవిధంగా గురువారం ఆండాళ్ అమ్మవారితో కలిసి శ్రీకృష్ణస్వామివారు తెప్పలపై భక్తులను అనుగ్రహించనున్నారు.

ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజనలు, హరికథ, సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. తెప్పోత్సవాల్లో శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, డిప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఏఈవో నారాయణ చౌదరి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# జగన్‌కు కలిసిన ముస్లిం సమైక్య వేదిక ప్రతినిధులు

**మంగళగిరి, (తెలుగోడు), జనవరి 28 :**
వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్‌ను ముస్లిం సమైక్య వేదిక ప్రతినిధులు కలిశారు. మంగళగిరి నియోజకవర్గం చినకాకాని ప్రాంతంలో అంజుమన్ ఇస్లామియా సంస్థకు చెందిన సుమారు 71.57 ఎకరాల వక్ఫ్ భూమిని చంద్రబాబు ప్రభుత్వం ఐటీ పార్క్ నిర్మాణం పేరుతో డీ-నోటిఫై చేశారని, దీనిని రద్దు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ముస్లిం సమైక్య వేదిక ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా వైయస్ జగన్ స్పందించారు. రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు వైఎస్సార్సీపీ కట్టుబడి ఉందని, ముస్లిం, మైనారిటీ వర్గాలకు వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జగన్‌ను కలిసిన వారిలో గుంటూరు తూర్పు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంఛార్జ్ షేక్ నూరి ఫాతిమా, ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ సలావుద్దిన్, జనరల్ సెక్రటరీ సర్దార్ ఖాన్, ట్రెజరర్ అబ్దుల్ కలాం, ప్రతినిధులు ఆసిఫ్, మౌలా బేగ్, అబ్దుల్ అజీజ్, ఇబ్రహీం, హుస్సేన్, సద్దాం ఖాన్, సర్తాజ్, నసీమా, మునావర్ ఉన్నారు.

## గ్యాంగ్‌స్టర్ నయీమ్ కేసులో ఈడీ ఛార్జ్‌షీట్

**హైదరాబాద్ , జనవరి 28 :**
హైదరాబాద్‌లో గ్యాంగ్‌స్టర్ నయీమ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కీలక ముందడుగు వేసింది. ఈ కేసులో 10 మంది నిందితులపై ఈడీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. నయీమ్‌కు సంబంధించిన మొత్తం 91 ఆస్తులను గుర్తించిన ఈడీ, వాటిని ఫ్రీజ్ చేసినట్లు తెలిపింది.

# చిన్ననాటి మధుర స్మృతులతో సమ్మేళనం

### 40 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు..

**ముద్దనూరు (తెలుగోడు), జనవరి 25 :**
చిన్ననాటి మధుర స్మృతులను మననం చేసుకుంటూ దాదాపు 40 సంవత్సరాలు క్రితం కొర్రపాడు జిల్లా పరిషత్తు పాఠశాలలో చదివిన పూర్వపు విద్యార్థులు ఆత్మీయంగా తెలుసుకున్నారు. కొర్రపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో1985-86 సంవత్సరం పదో తరగతి చదివి వివిధ రకాల ఉద్యోగాలతో వృత్తులతో, స్వయం సంపాదనలతో స్థిరపడిపోయిన పూర్వ విద్యార్థులు బుధవారం గండికోట ఆవరణంలో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. అప్పట్లో కొర్రపాడు జిల్లా పరిషత్ అనుసంధానంగా దగ్గరగా ఉన్న గ్రామాలు మంగపట్నం, కోడిగండ్లపల్లి గంగాదేవిపల్లి,శెట్టి వారిపల్లి,ఓబులాపురం, నివసించిన వీరు పదవ తరగతి వరకు కొర్రపాడు లోనే విద్యాభ్యాసం చేశారు. అనంతరం మీరు పై చదువుల కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లారు. అప్పటినుంచి అప్పుడప్పుడు కొందరు మాత్రమే కలుసుకుంటూ ఉండేవారమని తెలిపారు. ఈ సమ్మేళనంతో చాలామంది వచ్చి వాళ్ళ చిన్ననాటి చిలిపి జ్ఞాపకాలను, అల్లరి చేసినప్పుడు మాస్టారు వేసేదెబ్బలను గుర్తు చేసుకుంటూ వారి మధుర స్మరించుకుంటూ ఆనందంతో గడిపారు. అలాగే గురువులను స్మరించుకొని వారికి సన్మానం నిర్వహించారు.


సమావేశమైన పూర్వ విద్యార్థులు


గురువులను సన్మానిస్తున్న దృశ్యం

# గ్రూప్-2లో ఏఎస్ఓగా మేఘ సుష్మిత ఎంపిక

### చింతకుంట-2 సచివాలయ ఉద్యోగిని మేఘ సుష్మిత ప్రతిభ

**దువ్వూరు (తెలుగోడు), జనవరి 28 :**
కృషి, పట్టుదల ఉంటే లక్ష్యాన్ని సాధించడం అసాధ్యం కాదని దువ్వూరు మండలానికి చెందిన సచివాలయ ఉద్యోగిని దాసారెడ్డిగారి మేఘ సుష్మిత నిరూపించారు. ప్రస్తుతం అన్నపుశాస్త్రులపల్లె సచివాలయంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఆమె, ఇటీవల విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా ఎంపికై సత్తా చాటారు. మేఘ సుష్మిత గతంలో చింతకుంట-2 సచివాలయంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత బదిలీపై అన్నపుశాస్త్రులపల్లెకు వచ్చి రైతులకు సేవలు అందిస్తున్నారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే గ్రూప్-2 పరీక్షలకు సిద్ధమై, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. సచివాలయ ఉద్యోగిని గ్రూప్-2లో ఉన్నత పదవికి ఎంపికవ్వడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మేఘ సుష్మితను మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు కాంతమ్మ, రామ్ చరణ్ ప్రత్యేకంగా అభినందించారు.



# పల్లికుప్పంలో ఘనంగా పొంగళ్ళు

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 28 :**
మండలంలోని పల్లికుప్పం గ్రామంలో ఘనంగా గ్రామస్తులు అమ్మవారి ఆలయాల్లో పొంగళ్ళు పెట్టారు. బుధవారం ఉదయం ఇంటి ముంగిట కల్లాపు జల్లి, గొబ్బెమ్మలు ముగ్గులు పెట్టి భోగభాగ్యాలతో ఉండాలని మహిళలు పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఏడు అమ్మవారి దేవాలయాల్లో వైభవంగా విశేష పూజలు చేసి జంతు బలిదానం చేశారు. ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


అమ్మవారికి పొంగళ్ళు సమర్పిస్తున్న గ్రామ మహిళలు

# 'యువగళం' పాదయాత్రకు మూడేళ్లు

### ప్రజల గొంతుకగా నిలిచిన యువనేత.. డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ..

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 28 :**
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి వర్యులు నారా లోకేష్ చేపట్టిన చారిత్రాత్మక 'యువగళం' పాదయాత్ర విజయవంతంగా మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. యువగళం అనేది కేవలం ఒక పాదయాత్ర మాత్రమే కాదు, అది ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆవేదనలకు, ఆశలకు ప్రతిబింబం. ప్రతికూల పరిస్థితుల్లో, అప్పటి ప్రభుత్వ అణచివేతలను ఎదుర్కొంటూ లోకేష్ సాగించిన ఈ ప్రయాణం రాష్ట్ర రాజకీయాల్లో ఒక నూతన అధ్యాయాన్ని సృష్టించింది. యువతలో ధైర్యాన్ని, మహిళల్లో నమ్మకాన్ని, రైతుల్లో భరోసాను నింపడంలో యువగళం అద్భుత విజయం సాధించింది అని పేర్కొన్నారు. ప్రజల మనిషిగా లోకేష్.. ఎండనక, వానసక వేల కిలోమీటర్లు నడిచి, ప్రతి గడపకూ వెళ్లి ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్న లోకేష్ సంకల్పం ప్రశంసనీయం అన్నారు.
రాష్ట్ర అభివృద్ధికి పునాది.. యువగళం ద్వారా సేకరించిన ప్రజా సమస్యలే నేడు కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి ప్రణాళికలుగా మారుతున్నాయి. యువతకు స్ఫూర్తి.. నిరుద్యోగం, గంజాయి మహమ్మారి వంటి అంశాలపై లోకేష్ చేసిన పోరాటం రాష్ట్ర యువతను చైతన్యపరిచింది. యువగళం పాదయాత్ర ద్వారా ప్రజలతో ఏర్పడిన ఈ అనుబంధం నిరంతరం కొనసాగుతుందని, నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రగా మారుతుందని మంచూరు సూర్యనారాయణ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ విజయోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున వేడుకలు జరుపుకోవాలని మంచూరు పిలుపునిచ్చారు.






వైద్యసేవలు అందిస్తున్న దృశ్యం

# చంద్రన్న సంచార చికిత్స వైద్యసేవలు వినియోగించుకోండి


### డాక్టర్ జి. రాజేష్ కుమార్..

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 28 :**
చంద్రన్న సంచారచికిత్స వైద్యసేవలు వినియోగించుకోవాలని డాక్టర్ జి. రాజేష్ కుమార్ అన్నారు. తొట్టిగరి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంత్రి సెక్టార్ మీటింగ్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతం ఫిజియోథెరఫిస్టు మోకాళ్ళ నొప్పులు మొదలగు విషయాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా ఉండాలన్నారు. ఫిజియోథెరఫిస్ట్ చెప్పిన వ్యాయామాలు పాటించి మన ఆరోగ్యం మన చేతిలో ఉంచుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె.చంద్రావతి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య, ఫీల్డ్ లెవల్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 60 టన్నుల యూరియా పంపిణీకి సిద్ధం

### ఏవో అమరనాథరెడ్డి ..

**దువ్వూరు (తెలుగోడు), జనవరి 28 :**
రైతులకు సాగులో అత్యంత కీలకమైన యూరియా డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, దువ్వూరు మండల వ్యాప్తంగా 60 టన్నుల యూరియాను అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి అమరనాథరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఆరు రైతు సేవా కేంద్రాల ద్వారా ఈ పంపిణీ ప్రక్రియ చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. రైతుల సౌకర్యార్థం ఆయా రైతు సేవా కేంద్రాల్లో వెళ్లాలని సూచించారు. కానగూడూరు రైతు కేంద్రం, కానగూడూరు గ్రామ రైతులకు, కృష్ణంపల్లె రైతు కేంద్రం, కృష్ణంపల్లె గ్రామ రైతులకు.చిన్నసింగనపల్లె రైతు కేంద్రం, చిన్నసింగనపల్లె, గొల్లపల్లె గ్రామాల రైతులకు, చల్లబసాయపల్లె రైతు కేంద్రం, చల్లబసాయపల్లె మరియు మానేరాంపల్లె గ్రామ రైతులకు గుడిపాడు రైతు కేంద్రం, గుడిపాడు గ్రామ రైతులకు. చింతకుంట-2 రైతు కేంద్రం, సంగటి తిమ్మాయపల్లె గ్రామ రైతులు యూరియా కావాల్సిన రైతులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ బుక్కులను వెంట తెచ్చుకోవాలని, అధికారులకు చూపించి ఎరువులను తీసుకెళ్లాలని ఏవో కోరారు. గత డిసెంబర్ నెల నుండి ఇప్పటి వరకు దువ్వూరు మండలంలో రైతులకు ఎరువుల కొరత లేకుండా సుమారు 360 టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు ఏవో అమరనాథరెడ్డి తెలియజేశారు.




ఉపాధ్యాయుడు రమణయ్యను అభినందిస్తున్న ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు

# ఉపాధ్యాయుడికి అభినందనలు

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 28 :**
మండలంలోని ఆనిగానూరు జడ్పీ హైస్కూల్లో గణిత ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న రమణయ్యను ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 2 లో పరీక్షల్లో నాన్ ఎడ్యుకేటివ్ క్యాలెండర్లో ఎంపిక కావడం పట్ల ఆయనకు పూలమాలలు వేసి దుశ్యాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సులోచన గుర్రప్ప, వైస్ ఎంపీపీ వెంకట్రామ గౌడు, మాజీ సర్పంచ్ రామ్మూర్తి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ డైరెక్టర్ జయశంకర్, ఎస్ఎంసి చైర్మన్ బీరప్ప, మహేంద్ర నాయుడు, సుభాష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.


నూతనంగా ఎన్నికైన బిజెపి మండల కార్యదర్శులతో బిజెపి నేతలు, కార్యకర్తలు

# బిజెపి మండల ప్రధాన కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 28 :**
మండల బిజెపి అధ్యక్షులు రాణి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద బిజెపి నేతలు, కార్యకర్తలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా బి నాగరాజు, సురేంద్ర కుమార్ లను ఎన్నుకున్నారు. గ్రామాల్లో జనత వారిది కార్యక్రమాన్ని నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాలను వివరించాలన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అప్ప స్వామి, కార్తీక్ ఆచారి, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


బిజెపి మండల కార్యదర్శులు నాగరాజు, సురేంద్ర కుమార్

## జగన్ దృష్టిలో దళితులంటే

# అసమర్థులు, చేతకానివారు

### దళితులు ఉన్నత పదవుల్లో ఉంటే జగన్ రెడ్డి, వైసీపీ నేతలు జీర్ణించుకోలేరు.. మడకశిర హైడ్రామాతో దళితులపై జగన్, వైసీపీ విద్వేష భావజాలం.. వైసీపీ పాలనలో మడకశిర నియోజకవర్గంపై నిర్లక్ష్యం.. జగన్ రెడ్డి నిర్లక్ష్యం వల్లే ప్రజలకు తాగునీటి కష్టాలు.. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు..

**అగళి (తెలుగోడు), జనవరి 28 :**
జగన్మోహన్ రెడ్డికి దళితులంటే కడుపు మంట అని. దళితులంటే జగన్ దృష్టిలో చేతకానివారు, అసమర్థులు అనే విషయాన్ని తాజాగా మడకశిరలో వైసీపీ నేతలు,సాక్షి మీడియా బహిర్గతం చేసిందని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అన్నారు. విలేకరుల సమావేశంలో జగన్ సాక్షి మీడియాపై ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు బుధవారం నిప్పులు చెరిగారు. దళితులంటే అణువణువునా విద్వేషభావజాలం నింపుకున్న జగన్ రెడ్డి తనకు 3 పదవులు రావడంతో తనలోని అక్కసును సాక్షి మీడియా, వైసీపీ నేతలతో వెళ్లగక్కించాడని అన్నారు. మడకశిరలో లేని సమస్యను ఉన్నట్లుగా సృష్టిస్తూ దళితుడినైన నన్ను ప్రజలకు దూరం చేయాలనే కుట్రతో కేవలం 2నిమిషాల వీడియో కోసం జగన్ రెడ్డి డైరెక్షన్‌లో సాక్షి మీడియా, వైసీపీ నేతలు చేసిన దుర్మార్గపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దళితుడినైన తనను ఎమ్మెల్యేగా, టీటీడీ బోర్డు సభ్యుడిగా, శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులుగా నియమించారన్నారు. దళితుడినైన తనను నమ్మి భుజస్కంధాలపై పార్టీని, వెంకటేశ్వరస్వామి సేవను, మడకశిర నియోజకవర్గాన్ని పెట్టారన్నారు. దళితులంటే అసహ్యభావజాలం ఉన్న జగన్ దళితులంటే చేతకానివారు, అసమర్థులు అనే చిన్నచూపు చేస్తున్నారన్నారు. ఐదేళ్ల పాలనలో వందలాది మంది దళితుల ప్రాణాలు పార్టీ రాక్షసుల చేతిలో బలి అయితే ఒక్క ఘటన మీద కూడా నోరె మెదపలేదంటే అప్పుడే దళితులంటే ఎంత చిన్నచూపో రాష్ట్రానికి, ముఖ్యంగా దళితులకు అర్థమైందన్నారు. దళితులు క్షమించరని, నువ్వు పెద్ద దళిత ద్రోహివి అని ఆరోపించారు.

***18 నెలల్లో వేసిన 216 బోర్లు కనబడలేదా..***

మడకశిర ఎమ్మెల్యే అయిన 18 నెలల కాలంలో దాదాపు 40 - 50 ఏళ్లుగా ఉన్న సుదీర్ఘ నీటి సమస్యను దశల వారీగా పరిష్కరించేందుకు 216 బోర్లు ఇప్పటి వరకు ఏర్పాటు చేశామన్నారు. వీటిలో ఏ ఒక్కటీ నీకు కనిపించలేదా జగన్ రెడ్డి అన్నారు. నీకు, సాక్షి నీలి మీడియాకి అభివృద్ధి కనిపించదా అన్నారు. ఐదేళ్ల పాలనలో మడకశిరకు ఏం చేశారో చెప్పే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. అసలు మడకశిర ఎక్కడుందో, దాని నైసర్గిక స్వరూపం ఎలా ఉంటుందో జగన్‌కు కొంచెం అయినా అవగాహన ఉందా అని అన్నారు. బెంగళూరు, తాడేపల్లి ప్యాలెస్ లలో దాక్కునే నీలాంటి పిల్లికి ఇవన్నీ ఎలా తెలుస్తాయి అన్నారు. విలాసవంతమైన ప్యాలెస్‌లో కూర్చుని దళిత ఎమ్మెల్యేలపై విషం చిమ్మడమే నీ నైజం అని నిరూపించావన్నారు. 18నెలల పాలనలో మడకశిరకు ఏం చేశానో చెప్పడానికి బహిరంగ చర్చకు సిద్ధం అన్నారు. ఐదేళ్ల పాలనలో నువ్వు మా మడకశిరకు ఏం చేశావో చెప్పే దమ్ము నీకు, నీ పార్టీ నాయకులకు, నీ నీలిమీడియా సాక్షికి ఉందా, దమ్ముంటే బహిరంగ చర్చకు రాగలరా అని సవాలు విసిరారు. నేను ఏం చేశానో ప్రతి పనికి సంబంధించిన సాక్ష్యాలు ఉన్నాయన్నారు.

***వైసీపీ ఐదేళ్ల పాలనలో ఖర్చు చేసింది రూ.3 కోట్లే..***

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో రూ.26కోట్లు శాంక్షన్ చేయించామన్నారు. వాటిలో రూ.11కోట్లు గ్రౌండ్ అయ్యాయని, ఇప్పటి వరకు పైపులైనులు, పంపుసెట్లు, వాటర్ ట్యాంకులు నిర్మిస్తున్నానమన్నారు. ఇప్పటి వరకు 42 వాటర్ ట్యాంకుల పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. మడకశిర ప్రజల దీర్ఘకాల సమస్యగా ఉన్న తాగునీటిని పరిష్కరించడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబుని ఒప్పించి 2 రిజర్వాయర్లకు అనుమతులు తెచ్చానమన్నారు. ఒక రిజర్వాయర్ డీపీఆర్ దశలో ఉంటే, మరో రిజర్వాయర్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్‌లో ప్రాసెస్‌లో ఉందన్నారు. ఈ రెండు రిజర్వాయర్లు తెచ్చి మడకశిర ప్రజల సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రయత్నిస్తుంటే నాపై బురదజల్లడానికి సిగ్గు, శరం ఏమైనా ఉన్నాయా అని నిలదీశారు. మడకశిర నీటి సమస్యను పరిష్కరించడం కోసం చంద్రబాబుని ఒప్పించి హంద్రీనీవా ద్వారా అమరాపురం చెరువు వరకు కృష్ణా జలాలు తెస్తున్నామన్నారు. గుడిబండ చెరువు ఇప్పటికే 70శాతం నిండిందన్నారు. ఫిబ్రవరి 1 నుండి అమరాపురం చెరువు కూడా నింపే కార్యక్రమం చేపడతామన్నారు. వేసవిలో తాగునీటి కష్టాలు లేకుండా చేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. ఐదేళ్ల పాలనలో కనీసం హంద్రీనీవాలో తట్టెడు మట్టి తీశావా, చెరువులకు నీరు ఇచ్చావా, ఒక్క బోరు అయినా వేశావా అని నిలదీశారు. మడకశిరకు రూ.10 కోట్లు మంజూరు ఇచ్చి కేవలం రూ.3 కోట్లు ఖర్చుపెట్టి మిగిలినవి పార్టీ నేతలకు దోచిపెట్టిన జగన్‌కు తనను విమర్శించే స్థాయి లేదన్నారు.
తన చిన్న వయస్సులో పాఠశాల భవనం కూలిపోయి, స్కూలును గ్రామంలోని దేవాలయంలో నిర్వహిస్తే దళితులం అనే కారణంతో గుడిబయటే కూర్చోబెట్టిన ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుసుకున్నారన్నారు. అవమానాలకు గురైన తనను చంద్రబాబు ఏకంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానం పాలకమండలి సభ్యుడిని చేసి, శ్రీవారి సేవచేసుకునే అవకాశాన్ని కల్పించి గౌరవాన్ని పెంచారన్నారు. దళితుల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారన్నారు. కానీ జగన్ దళితులపై కక్షకట్టి, కుట్రలు, కుతంత్రాలు చేసి దళితులను ఎక్కడికక్కడ అణగదొక్కాలని చూశాడన్నారు. ఐదేళ్ల పాలనలో నియమించిన టీటీడీ బోర్డు మెంబర్లు లెటర్లతో వ్యాపారం చేశారని, మంత్రులు శ్రీవారిని ఒక వ్యాపార వస్తువుగా మార్చి టీటీడీ పవిత్రతను దెబ్బతీశారని ఆరోపించారు.

***వైసీపీ పాలనలో అడుగడుగునా అవినీతి.... నేడు ప్రతి పనిలో పారదర్శకత..***

వైసీపీ ఐదేళ్ల పాలనలోఎమ్మెల్యే మడకశిరలో అడుగడుగునా అవినీతికి పాల్పడ్డారని, రేషన్ డీలర్లను నిలువునా దోచుకున్నారని రాజు ఆరోపించారు. వైసీపీ కార్యకర్తలు శుభకార్యాలకు పిలిస్తే కారు డీజిల్ ఖర్చులు కూడా వసూలు చేసిన దుర్మార్గపు పాలన మీది అన్నారు. పాఠశాలల్లో స్వీపర్ పోస్టులను కూడా అమ్ముకున్న చెత్త పరిపాలన వైసీపీ ప్రభుత్వానిది, వైసీపీలో గెలిచిన మడకశిర ఎమ్మెల్యేలది అన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో దాక్కున్న జగన్‌కు ఇవన్నీ ఎలా తెలుస్తాయి అన్నారు.అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్యాలెస్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. నిజాయితీగా ప్రజలకు సేవలందించే తమలాంటి దళిత ఎమ్మెల్యేలపై బురద రాజకీయాలు చేస్తున్నాడని ఆరోపించారు.
వివేకానందరెడ్డిని అత్యంత దారుణంగా గొడ్డలితో నరికి చంపి గుండెపోటు అని ఒకసారి....నారాసుర రక్తచరిత్ర అని ఒకసారి అబద్ధాలతో రాష్ట్ర ప్రజలను నమ్మించిన జగన్‌కు అబద్ధాన్ని నిజం అని నమ్మించడం వెన్నతో పెట్టిన విద్య అని రాజు ఆరోపించారు. 2019లో అబద్ధాలతో అధికారంలోకి వచ్చారని, మరోసారి అలా చేయాలని చేసే ప్రయత్నాల్లో భాగంగానే తమపై బురద జల్లుతున్నారన్నారు. మీ ఫేక్ పార్టీ చేసే తప్పుడు ప్రచారాలు నమ్మే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు లేరన్నారు. ముఖ్యంగ మడకశిర ప్రజలు లేరన్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళదాం అన్నా రెడీ. చేసిన అభివృద్ధిని నియోజకవర్గ ప్రజలే మీకు చెబుతారు అన్నారు. తనను ధైర్యంగా ఎదుర్కోలేక కుట్రపూరితంగా విషం చిమ్మే ప్రయత్నాలు చేయడం దుర్మార్గం అన్నారు. తల్లిని, చెల్లిని మెడపట్టి ఇంట్లో నుండి, పార్టీలో నుండి గెంటేసిన జగన్‌కు రాష్ట్రంపై ప్రేమ ఎలా ఉంటుందన్నారు. రాష్ట్రం అంటే అసలు గౌరవం ఉందా, 11 మంది ఎమ్మెల్యేలు కనీసం తాను ఈ 18నెలల్లో ప్రజల్లో గడిపిన సమయంలో 25శాతం అయినా గడిపారా అని అన్నారు. ప్రజాసమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి ఎందుకు రావడం లేదన్నారు. భజన కొట్టేవాళ్లు, నువ్వు అనుకుంటే అవ్వుద్ది సామీ అని అనేవాళ్లు, చంద్రబాబుని విమర్శించేవాళ్లు లేకపోతే అసెంబ్లీకి రావా జగన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు అసెంబ్లీకి ఎన్ని రోజులు వచ్చారు, అసెంబ్లీకి రాకుండా ఎమ్మెల్యే సిగ్గులేకుండా జీతభత్యాలు తీసుకుంటుంటే సిగ్గు అనిపించడం లేదా అని అన్నారు. తనను, కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత, నైతిక హక్కు జగన్‌కు లేవన్నారు. జర్నలిజం విలువలకు నీళ్లొదిలేసిన ఫేక్ మీడియా సాక్షి వారికి దమ్ముంటే నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై ఓపెన్ డిబేట్‌కి రావాలని ఎం.ఎస్.రాజు సవాల్ విసిరారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

# యువగళం ఓ చారిత్రాత్మక పాదయాత్ర

**పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలు తెలుసుకున్న యువనేత ..**
**ఇచ్చిన హామీలు నెరవేర్చిన యువనేత, మంత్రి నారా లోకేష్ ..**
**జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చెంచల బాబు యాదవ్..**

**ఉదయగిరి (తెలుగోడు), జనవరి 28 :**
యువగళం ఓ చారిత్రాత్మక పాదయాత్ర అని ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చెంచల బాబు యాదవ్ అన్నారు. పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలు తెలుసుకుని ఇచ్చిన హామీలు నెరవేర్చిన యువనేత, మంత్రి నారా లోకేష్ అని అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రివర్యులు నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర ద్వారా రాష్ట్రంలోని ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూసి నిత్యం ప్రజలతో మమేకమై అన్ని వర్గాల వారిని పరామర్శించి వారి యొక్క కష్టాలను బాధలను పంచుకొని సుదీర్ఘంగా కుప్పం నుండి విశాఖపట్నం వరకు సుమారుగా 3300 కిలోమీటర్లు సుదీర్ఘ పాదయాత్ర చేపట్టి రాష్ట్రంలోని చారిత్రాత్మక పాదయాత్ర చేపట్టి రాష్ట్రంలో నూతన అధ్యాయానికి కార్యరూపం దాల్చి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక విజయం సాధించి రాష్ట్ర అభివృద్ధికి శ్రీకారం చుట్టడానికి అహర్నిశలు కృషి చేసినటువంటి ఏకైక నాయకులు మంత్రివర్యులు యువనేత నారా లోకేష్ అని కొనియాడారు. రాష్ట్ర ప్రజల కష్టాలు తెలుసుకొని అన్ని వర్గాల ప్రజల కష్టాలు తెలుసుకొని ఒక్కొక్కటిగా ప్రభుత్వం ఏర్పడి 18 నెలల్లోనే అనేక హామీలు ప్రజల కష్టాలను తీర్చిన ఘనత యువ నేత మంత్రివర్యులు నారా లోకేష్ కే దక్కుతుందని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొని వచ్చి ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలు తీర్చిదిద్ది పేద బడుగు బలహీన వర్గాలకు కార్పొరేట్ విద్యను అందిస్తున్నటువంటి నాయకులు మంత్రివర్యులు నారా లోకేష్ అని తెలిపారు. ప్రపంచ దేశాల్లో పర్యటించి రాష్ట్రానికి నూతన పెట్టుబడులను ఆకర్షించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకులు మంత్రివర్యులు నారా లోకేష్ అని అన్నారు. నూతన పరిశ్రమలు ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులే నింపుతున్నటువంటి నాయకులు యువనేత మంత్రి నారా లోకేష్ అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సుదీర్ఘ అనుభవంతో రాష్ట్రం ఆర్థికంగా సంక్షోభంలో ఉన్న అపారమైన అనుభవంతో రాష్ట్రంలోని ప్రజలకు ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీలను అమలుపరుస్తూ రాజధాని అమరావతికి నూతన సంస్థలను కేంద్ర ప్రభుత్వం ద్వారా తీసుకు రావడమే కాకుండా నూతన పరిశ్రమలను రాజధానిలో ఏర్పాటుచేసి కలల రాజధాని తీర్చిదిద్దుతున్నటువంటి ఏకైక నాయకులు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. అలాగే పోలవరం ప్రాజెక్ట్, రైల్వే ప్రాజెక్టులు, గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాజెక్టులు తదితర అనేక రంగాలలో నూతన ప్రాజెక్టులను తీసుకొని వచ్చి రాష్ట్రానికి నూతన పెట్టుబడును ఆకర్షించే తద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు . రాష్ట్రంలో గూగుల్ డేటా సెంటర్ రావడానికి అహర్నిశలు కృషి చేసినటువంటి యువనేత, మంత్రివర్యులు నారా లోకేష్ ద్వారా ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్ కు ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది అని తెలిపారు. రాబోయే రోజుల్లో యువ నేత మంత్రివర్యులు నారా లోకేష్ సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు ఇవ్వండి

**పలువురు మంత్రులకు వినతి..**
**మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ..**

**పుట్టపర్తి (తెలుగోడు), జనవరి 28 :**
సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇచ్చి ఆదుకోవాలని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పలువురు మంత్రులను కోరారు. విజయవాడలోని అమరావతి రాజధాని సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి సత్యసాయి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగానీ సత్యప్రసాద్ తోపాటు రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, విద్యుత్, దేవాదాయ సాంఘిక ,మైనార్టీ శాఖ మంత్రులు గొట్టి పాటి రవికుమార్ ,ఆనం రామనారాయణ రెడ్డి ,డోలా బాల వీరాంజనేయులు, ఎండి ఫారుక్ తో పాటు పలువురు మంత్రులు వివిధ శాఖల ఉన్నతాధికారులను కలిసి నియోజకవర్గ అభివృద్ధికి తగిన నిధులు ఇచ్చి ఆదుకోవాలని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి సూచన మేరకు నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి ఎమ్మెల్యే లేఖను మంత్రులకు అందజేశారు. పుట్టపర్తి నియోజకవర్గంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన 193 చెరువులతో పాటు రెండు రిజర్వాయర్లను హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులను నింపి ఆయకట్టుకు నీరు అందించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ మేరకు త్వరగా పనులు పూర్తయ్యేలా భూసేకరణ చేపట్టి రాయల కాలం నాటి చెరువులను పునరుద్ధరించి వాటిని పటిష్టం చేయాలని జిల్లా ఇన్చార్జ్ మంత్రి రెవిన్యూ శాఖ మంత్రి అనగానీ సత్యప్రసాద్, ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను ప్రత్యేకంగా కోరారు. అదేవిధంగా చెక్ డాములను నిర్మించి భూగర్భ జలాల పెంపుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

నియోజకవర్గంలో రైతులు ఎక్కువగా ఉన్నారని నీరు పుష్కలంగా ఉండడం వల్ల అధిక పంటలు సాగు చేయడం వల్ల విద్యుత్ తీవ్రత ఎక్కువగా ఉందని దీనికి అదనపు సబ్ స్టేషన్ లతోపాటు వ్యవసాయ విద్యుత్ పరికరాలు ట్రాన్స్ఫార్మర్లు వాటి పరికరాలు మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ను మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా కోరారు. అదేవిధంగా నిర్మాణం పూర్తి అయిన సబ్ స్టేషన్లలో సిబ్బందిని నియమించి నాణ్యమైన విద్యుత్తును అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఖాళీగా ఉన్న సిబ్బందిని తక్షణం నియమించేలా చూడాలని ప్రత్యేకంగా కోరారు. నియోజకవర్గంలో ఎస్సీ , ఎస్టీ వర్గాలకు చెందిన గ్రామాలు,కాలనీలు ఎక్కువగా ఉన్నాయని, అభివృద్ధిలో చాలా వెనకబడి ఉన్నాయని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా తగిన నిధులు ఇచ్చి ఈ గ్రామాలను అభివృద్ధి చేయాలని మంత్రి డోల బాల వీరాంజనేయులు మాజీమంత్రి పల్లె రఘునాథ్ కోరారు. నియోజకవర్గంలోని మైనార్టీల సంక్షేమానికి మసీదుల మరమ్మత్తులు స్మశాన వాటికల నిర్మాణానికి మైనార్టీ శాఖ ద్వారా నిధులు మంజూరు చేయాలని ఆ శాఖ మంత్రి ఎండి ఫారుక్ ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా కోరారు. పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి తప్పకుండా తగిన నిధులు ఇచ్చి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రులు హామీ ఇచ్చారు. సత్య సాయి బాబా శతజయంతోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారని ఏపీలోని పుట్టపర్తి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పే విధంగా కృషి చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మంత్రులు అభినందించారు.

# ఆశలేని గురువు.. అనంత కరుణామూర్తి

**శ్రీ శ్రీ శ్రీ చదువుల వేంకటప్ప జీవిత స్మృతి..**

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 28 :**
అతి సామాన్య జన్మ నుంచి ఆధ్యాత్మిక ఉన్నత శిఖరాల వరకు సాగిన మహానుభావుని జీవితం. అదే శ్రీ శ్రీ శ్రీ చదువుల వేంకటప్ప గారి జీవనయాత్ర. సేవ, త్యాగం, సద్గుణాల సమ్మేళనంగా ఆయన జీవితం తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తోంది.
అనంతపురం జిల్లా, తాడిపత్రి తాలూకా వరదాయపల్లి గ్రామంలో జన్మించిన వేంకటార్యుల వారు బాల్య దశ నుంచే భక్తి, ధ్యానాలకు ఆకర్షితులయ్యారు. విద్యాభ్యాసంతో పాటు ఊరి పక్కనే ఉన్న దేవదారు గుట్ట సమీపంలోని శివాలయంలో భజనలు, ధ్యానం చేస్తూ అంతరంగ శుద్ధిని సాధించారు. ఆ బాల్య సాధనే భవిష్యత్తులో ఆయనను మహానుభావునిగా తీర్చిదిద్దింది.
వేంకటార్యుల వారి వివాహం అంకమ్మతో జరిగింది. ఏడుగురు సంతానంతో కూడిన కుటుంబ బాధ్యతలు ఉన్నప్పటికీ, ఆయన జీవితం అంతా సమాజ హితానికే అంకితమైంది. ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలతో కూడిన కుటుంబాన్ని ధర్మబద్ధంగా నడిపించారు.
జీవనోపాధి కోసం నార్పల మండలం మదుగుపల్లి గ్రామంలో పిల్లలకు విద్యాబోధన చేస్తూ, పెద్దలకు భజనలు నేర్పించారు. విద్య, భక్తి, జీవన విలువలను సమన్వయం చేస్తూ ప్రజలను సన్మార్గంలో నడిపించారు. తరచుగా ఆధ్యాత్మిక ప్రవచనాలు చేస్తూ గ్రామీణ ప్రజలలో చైతన్యం నింపారు. అతి కొద్ది కాలంలోనే ఆయన కీర్తి చుట్టుపక్కల గ్రామాలకు వ్యాపించింది. ప్రజల ప్రేమాభిమానాలతో "చదువుల వేంకటప్ప", "చదువులయ్య"గా ప్రసిద్ధి చెందారు.
తదనంతర కాలంలో మదుగుపల్లి నుంచి మద్దలపల్లి గ్రామంలో స్థిర నివాసం ఏర్పరుచుకున్నారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా భావించిన ఆయన, పాఠశాల నిర్మాణం కోసం స్వయంగా స్థలం దానం చేయడం ఆయన దాతృత్వానికి నిదర్శనం.
ఆధ్యాత్మిక విషయాలపై మరింత లోతైన ఆసక్తితో శ్రీ శ్రీ శ్రీ వేదాంతం లక్ష్మణార్యుల వారి వద్ద శిష్యరికం చేసి, అతి కొద్ది కాలంలోనే ప్రియశిష్యుడిగా గుర్తింపు పొందారు. ఆ తర్వాత చదువుల వేంకటప్ప గారి చుట్టూ శిష్యులు చేరసాగారు. పేద, ధనిక భేదాలు లేకుండా, కులమతాలకు అతీతంగా ఆయన శిష్యపరంపర విస్తరించింది. అనంతపురం, కడప జిల్లాల్లో నేటికీ ఆయన శిష్యులు జీవిస్తున్నారంటే, ఆయన ఆధ్యాత్మిక ప్రభావానికి అదే సాక్ష్యం.
కురగాని గ్రామానికి చెందిన శ్రీ నరసింహానంద స్వామి ఆయన ప్రియశిష్యులలో ఒకరిగా ప్రసిద్ధి పొందారు. శిష్యులు తమ గురువును "ఆశలేని గురువు, కోరికలు తీర్చే కల్పతరువు"గా భక్తిశ్రద్ధలతో స్మరించేవారు.
1981వ సంవత్సరం మాఘమాసం భీష్మ ఏకాదశి రోజున, తన అంతిమ సమయం సమీపిస్తున్నదని ముందుగానే శిష్యులకు తెలియజేసి, శ్రీ చదువుల వేంకటప్ప గారు దేహాన్ని త్యజించారు. ఇది ఆయన ఆత్మజ్ఞానానికి, పరిపక్వ స్థితికి నిదర్శనం.







## నేడు 46వ ఆరాధనోత్సవాలు..

చదువుల వేంకటప్ప గారి 46వ ఆరాధనోత్సవాలు గురువారం నిర్వహిస్తున్నారు. ఇందుకోసం నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు, భజనలు, ఆధ్యాతిక ప్రసంగాలు ఉంటాయి. గ్రామంలో శ్రీ చదువుల వేంకటప్ప గారి విగ్రహం ఊరేగింపు ఉంటుంది. అనంతరం ప్రసాద వితరణ ఉంటుంది. భక్తులు, శిష్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.



ఆయన మహాసమాధి అనంతరం కుటుంబ సభ్యులు, శిష్యులు, గ్రామస్తులు కలిసి ప్రతి సంవత్సరం భీష్మ ఏకాదశి రోజున ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ ఆయన స్మృతిని చిరంజీవిగా నిలుపుతున్నారు. కాలక్రమంలో కుటుంబ సభ్యులు నిర్మించిన ఆలయంలో నిత్యం పూజలు జరుగుతూ, భక్తుల మనసుల్లో ఆయన సన్నిధి నిత్యమూ స్ఫూర్తిగా నిలుస్తోంది.
శరీరం కాలానికి లోబడి నశించినా, శ్రీ చదువుల వేంకటప్ప గారి బోధనలు, ఆశీర్వాదాలు, కరుణ శిష్యుల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతాయి.
ఆయన జీవితం మనకు ఒకే సందేశం ఇస్తుంది.
త్యాగమే తపస్సు, సేవే సాధన, కరుణే మోక్ష మార్గం.





# అజిత్ పవార్ మరణం పట్ల సంతాపం

**పుట్టపర్తి (తెలుగోడు), జనవరి 28 :**
మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మరణంపైమాజీ మంత్రి డాక్టర్ పల్లె, పుట్టపర్తి ఎంఎల్ఏ శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. దేశ పురోగతికి మహారాష్ట్ర ప్రజల అభ్యున్నతికి అజిత్ పవార్ సేవలు ఎనలేనివని కొనియాడారు. రైతు ఉద్యమ నేతగా తన ప్రజా జీవితాన్ని ప్రారంభించి, మహారాష్ట్ర రాజకీయాల్లో సీనియర్ రాజకీయ నేతగా ఎదిగి, పలు హోదాల్లో పనిచేసిన అజిత్ పవార్ నేడు విమాన ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి అవేదన వ్యక్తం చేశారు. దేశ పురోగతికి మహారాష్ట్ర రాజకీయాలకు ,ఆ ప్రాంత ప్రజల అభ్యున్నతికి ఆయన భౌతికంగా దూరం కావడం తీరని లోటు అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# రెవెన్యూ ఆదాయ లక్ష్యాలను అధిగమించాలి

**వస్తువులు, సేవల వినియోగంపై పక్కా జీఎస్టి అమలుచేయాలి**
**రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్‌పె _ ప్రజల్లో అవగాహన పెంచాలి**
**నాటుసారా, నకిలీ మద్యం అమ్మకం జరగకుండా చర్యలు చేపట్టాలి**
**అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ..**



అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**మదనపల్లె (తెలుగోడు), జనవరి 28 :**
రాష్ట్ర ఖజానాకు రెవెన్యూ అందించే శాఖలు రెవిన్యూ ఆదాయ లక్ష్యాలను అధిగమించాలని, వస్తువుల , సేవల వినియోగంపై జీఎస్టి వసూళ్లు పక్కాగా జరగాలని, రిజిస్ట్రేషన్ కోసం ఆన్?లైన్ స్లాట్ బుకింగ్‌పై ప్రజల్లో అవగాహన పెంచాలని, నాటుసారా, నకిలీ మద్యం జిల్లాలో అమ్మకుండా చర్యలు చేపట్టాలని, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం అన్నమయ్య ?మదనపల్లె జిల్లా కలెక్టరేట్? కాన్ఫరెన్స్ హాల్?లో జిల్లాలో రాష్ట్ర ఖజానాకు ఆదాయాన్ని అందించే ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, రిజిస్ట్రేషన్, అటవీ శాఖ, పంచాయతీరాజ్, మునిసిపల్ శాఖ, రవాణా శాఖలకు ఆదాయ వనరుల పెంపుపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ నిషాంత్?కుమార్ శాఖల వారీగా ఆదాయ సాధన పురోగతిని సమీక్షించారు. ఎక్సైజ్ శాఖపై సమీక్షిస్తూ.. నాటుసారా, నకిలీ మద్యం అమ్మకాలు జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో ఉండరాదని ఎక్సైజ్శాఖ అధికారులను ఆదేశించారు. వీటి అమ్మకాలు జరగడం వలన రాష్ట్ర ఖజానాకు గండి పడడమే కాకుండా ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని ఈ అంశంపై ఎలాంటి ఉపేక్ష ఉండరాదని కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖపై సమీక్షిస్తూ ఇంజనీరింగ్ శాఖకు సంబంధించిన ప్రతిబిల్లులో జీఎస్టి ఉండేలా చూడాలని ఆదేశించారు. వాణిజ్య పన్నుల శాఖతో సమన్వయం చేసుకొని జీఎస్టీని రాష్ట్ర ఖజానాకు అందేలా చూడాలన్నారు. రవాణా శాఖపై సమీక్షిస్తూ.. ప్రజలు వాహనాలు కొనుగోలు చేసేటప్పుడు కొనుగోలుదారుల నుండి అధికారిక బిల్లుల కన్నా ఎక్కువ వసూలు చేయకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి త్రైమాసికానికి పన్నులు కట్టాల్సిన వాణిజ్య వాహనాలపై తనిఖీలు నిర్వహించి పన్నుల ఎగవేతదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మునిసిపల్, పంచాయతీలపై సమీక్షిస్తూ మున్సిపల్, పంచాయతీలు సకాలంలో పన్నులు వసూలు చేయాలని, జిల్లాలోని లేఅవుట్లపై తనిఖీలు నిర్వహించి అనధికారిక లేఔట్?లపై జరిమానాలు విధించాలని ఆదేశించారు. జీఎస్టీ శాఖపై సమీక్షిస్తూ పన్ను ఎగవేతను అరికట్టేందుకు ప్రత్యేక ఇన్ఫోసిమెంట్ డ్రైవ్ నిర్వహించి, ఫేక్ బిల్లులు బోగస్ సంస్థలపై కఠిన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. గత నాలుగు సంవత్సరాల జీఎస్టీ వసూళ్ల పై సమీక్షించుకొని పెండింగ్ జీఎస్టీ బకాయాలను వెంటనే వసూలు చేయాలని ఆదేశించారు. మైనింగ్ శాఖపై సమీక్షిస్తూ.. జిల్లాలో నిరుపయోగంగా ఉన్న మైనింగ్ లీజులను వెంటనే పునరుద్ధరించి మైనింగ్ ప్రారంభించాలన్నారు. రిజిస్ట్రేషన్ శాఖపై సమీక్షిస్తూ అనధికారిక వ్యక్తులు ఎవరు రిజిస్ట్రేషన్ సంబంధించిన కార్యకలాపాలను చేపట్టకుండా అరికట్టాలని ఆదేశించారు ప్రజలకు రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్?పై అవగాహన పెంచి ఆన్?లైన్?లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆదాయాన్ని పెంచడం కోసం అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ప్రతినెల దీనిపై సమీక్ష సమావేశం సంబంధిత శాఖలతో జరుగుతుందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటూ రెవెన్యూ ఆదాయ శాఖల్లో వృద్ధి సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదాయం తెచ్చిపెట్టే వనరులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, లక్ష్యసాధనలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా కట్టుదిట్టంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**కనేకల్ ఎస్సై నాగ మధు..**

**కణేకల్ (తెలుగోడు), జనవరి 28 :**
ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి ప్రయాణం కొనసాగితే కఠిన చర్యలు తప్పవని కనేకల్ ఎస్సై నాగ మధు వాహన దారులకు హెచ్చరికలు జారీ చేశారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రోడ్ సేఫ్టీ గురించి వాహనదారులకు బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో అవగాహన కల్పించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే కఠిన చర్యలు తప్పకుండా వన్నారు. అదేవిధంగా ఫోర్ వీలర్



ఎంపీడీవో కార్యాలయం ట్రాఫిక్ నిబంధన గురించి అవగాహన కల్పిస్తున్న ఎస్సై నాగ మధు



ఆటోలకు ట్రాఫిక్ నిబంధనల పోస్టర్లు అతికిస్తున్న ఎస్ఐ నాగ మధు

డ్రైవర్లు ఓనర్లు సీట్ బెల్ట్ తప్పనిసరి గా ధరించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి పెట్రోల్ బంకులో పెట్రోల్ కొట్టించుకోవాలని లేనిపక్షంలో పెట్రోల్ బంక్ యజమాన్యం పెట్రోలు వారికి వేయరాదని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాల్లో తీరని గాయాలు ఎన్నో మిగిలిన్నారు. హెల్మెట్ ధరించి ప్రయాణం లేకపోవడం వల్ల దాదాపు 1,000 మంది చనిపోయారని, 1500 మందికిపైగా గాయాల పాలయ్యారని,300 కుటుంబాలు దెబ్బతిన్నాయని తెలిపారు. యాక్సిడెంట్ అవ్వడం వల్ల వారి కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉందని కాబట్టి ప్రయాణం చేసే సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో ఓవర్ లోడ్ వేసుకుని ప్రయాణం చేయరాదన్నారు.



# బోర్డర్-3ని అనౌన్స్ చేసిన టీ సీరిస్




సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటించిన 'బోర్డర్ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. రిపబ్లిక్ డే కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం కేవలం ఐదు రోజుల్లోనే రూ.200 కోట్ల మార్కును అందుకుంది. అయితే ఈ సినిమా సాధించిన భారీ విజయాన్ని పురస్కరించుకుని తాజాగా చిత్ర నిర్మాతలు 'బోర్డర్ 3' గురించి అధికారిక ప్రకటన చేశారు. టీ-సిరీస్ అధినేత భూషణ్ కుమార్ మరియు జేపీ ఫిల్మ్స్ నుంచి నిధి దత్తా కలిసి ఈ ఐకానిక్ ఫ్రాంచైజీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు చేతులు కలిపారు. ప్రస్తుతం థియేటర్లలో సన్నీడియోల్, వరుణ్ ధావన్, దిల్జిత్ దోసాంజ్ వంటి స్టార్లతో అలరిస్తున్న 'బోర్డర్ 2' ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రూ.200 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి బ్లాక్ బస్టర్ దిశగా దూసుకుపోతోంది. ఈ ఓపెనింగ్ వీకెండ్ సక్సెస్ ఇచ్చిన ధీమాతోనే 'బోర్డర్ 3' ప్రాజెక్టును పట్టాలెక్కించడానికి నిర్మాతలు సిద్ధమయ్యారు. ఈ మూడవ భాగంలో కూడా సన్నీ డియోల్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారని సమాచారం ఉండగా.. మిగిలిన నటీనటులు మరియు సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. దాదాపు ముప్పై ఏళ్ల తర్వాత మళ్లీ అదే దేశభక్తిని వెండితెరపై ఆవిష్కరించి, ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణ పొందుతున్నామని, అందుకే ఈ స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని 'బోర్డర్ 3'తో కొనసాగిస్తున్నామని నిర్మాతలు సగర్వంగా ప్రకటించారు.

# అల్లు అర్జున్, లోకేశ్ మూవీకి సోషల్ మీడియాలో ట్రెండ్



అల్లు అర్జున్, లోకేశ్ మూవీకి సోషల్ మీడియాలో ట్రెండ్

అల్లు అర్జున్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. ఎఎ23గా ఇది ప్రచారంలో ఉంది. ఇంకా షూటింగ్ కూడా ప్రారంభం కాని ఈ సినిమా అప్పుడే సోషల్ మీడియాలో రికార్డును సొంతం చేసుకుంది. ఇటీవల ఈ సినిమాను అధికారికంగా ప్రకటిస్తూ.. ఓ థీమ్ సాంగ్ విడుదల చేశారు. ఇప్పుడది సోషల్ మీడియాలో ట్రెండ్ క్రియేట్ చేస్తోంది. ఏకంగా ఈ థీమ్ సాంగ్‌పై ఇన్‌స్టాలో 3,55,000 రీల్స్ క్రియేట్ అయ్యాయి. కొన్ని రోజులుగా ట్రెండ్ అవుతోన్న 'ఎనిబిసనీటబీఇ। ఓ÷ూబ।'÷బి వీడియోకు ఈ సాంగ్‌ను ఉపయోగిస్తున్నారు. దీంతో 13 రోజుల్లోనే లక్షల రీల్స్ ఈ పాటతో క్రియేట్ అయ్యాయి. అత్యధిక రీల్స్ పొందిన థీమ్ సాంగ్‌గా ఈ పాట రికార్డు నెలకొల్పింది. ఇప్పటికీ టాప్‌లో కొనసాగుతోంది. ఈ ఏడాదిలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఇక అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో ఓ చిత్రంలో నటిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ మూవీలో దీపికా పదుకొణె కథానాయికగా కనిపించనున్నారు. సైన్స్ ఫిక్షన్ జానర్‌లో దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా అట్లీ దీని గురించి మాట్లాడుతూ.. అద్భుతమైన అవుట్‌పుట్ కోసం నిద్ర లేని రాత్రులు గడుపుతున్నట్లు చెప్పారు. అభిమానులకు అదిరిపోయే సర్‌ప్రైజ్‌ను సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

# అక్కకు తమ్ముడు రాంచరణ్ గిఫ్ట్




మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచిన చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు'. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ సినిమా రీజినల్ ఇండస్ట్రీలో హిట్‌గా నిలిచి, బాక్సాఫీస్ వద్ద వసూళ్ల ప్రభంజనం సృష్టించింది. చాలా కాలం తర్వాత చిరంజీవిని ఫుల్ ఫామ్‌లో చూసిన అభిమానులు ఈ సినిమాను పండగలా సెలబ్రేట్ చేశారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను సుస్మిత కొణిదెల, సాహు గారపాటి నిర్మించగా, ప్రతి వర్గం ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ చిత్రాన్ని అంత అద్భుతంగా నిర్మించినందుకు రామ్ చరణ్.. తన సోదరి సుస్మితకి క్యూట్ గిఫ్ట్ ఇచ్చారు.సుస్మిత కొణిదెల రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. నాన్నకి చాలా మంచి గిఫ్ట్ ఇచ్చావు.సినిమా చాలా అద్భుతంగా వచ్చింది.ఇప్పుడు నీకు దిష్టి తగులుతుంది కాబట్టి ఇది వేసుకో అని రామ్ చరణ్ తన అక్కకి ఈవిల్ ఐ బ్రేస్‌లెట్‌ని గిఫ్ట్‌గా ఇచ్చాడని రామ్ చరణ్ సోదరి సుస్మిత తెలియజేశారు. తమ్ముడు చూపించిన ప్రేమపై మెగా డాటర్ ఫుల్ ఖుష్ అయింది. ఆమె చేసిన కామెంట్స్ కూడా ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.